# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

SCAN ME

తెలంగాణ | శుక్రవారం, 29 - డిసెంబర్- 2023 |సంపుటి : 16 |సంచిక : 175 |పేజీలు 10 | వెల : 6/-


# పని చేసోక్కండి..

**లీకులొద్దు..వ్యతిరేకంగా మాట్లాడొద్దు**

**విభేదాలతో అసెంబ్లీ ఎన్నికల్లో నష్టపోయాం..సిట్టింగ్ ఎంపీలకే సీట్లు : బీజేపీ ముఖ్యనేతల అంతర్గత సమావేశంలో అమిత్‌షా దిశానిర్దేశం**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



తెలంగాణలో బీజేపీ ముఖ్య నేతల మధ్య జరుగుతున్న కోల్డ్‌వార్‌పై కేంద్ర హోంమంత్రి, బీజేపీ అగ్రనేత అమిత్‌షా ఆగ్రహం వ్యక్తం చేశారు. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లోని నోవాటెల్ హోటల్‌లో బీజేపీ అగ్రనేతలతో అమిత్‌షా ప్రత్యేకంగా భేటీ అయ్యారు. అసెంబ్లీ ఎన్నికలపై సమీక్షించారు. లోక్‌సభ ఎన్నికల్లో ఎలా పనిచేయాలనే దానిపై దిశానిర్దేశం చేశారు. ఇటీవల సోషల్‌మీడియాలో నేతల మధ్య జరిగిన పోస్టుల వార్‌పై ఆరా తీసి మందలించినట్టు విశ్వసనీయ సమాచారం. ఈటల, బండి, మరికొందరు సీనియర్లకు ఈ సందర్భంగా ఆయన క్లాస్ పీకినట్టు తెలిసింది. నేతల మధ్య విభేదాల వల్లనే అసెంబ్లీ ఎన్నికల్లో తీవ్రంగా నష్టపోయామనీ, దీనివల్ల 14 శాతం ఓట్లు, ఎనిమిది సీట్లకే పరిమితమయ్యామని మందలించారని ప్రచారం జరుగుతున్నది. ఇకపై నేతలెవ్వరూ పార్టీకి సంబంధించిన ఇంటర్నల్ విషయాలు లీకులివ్వొద్దని ఆదేశాలిచ్చారు. క్రమశిక్షణ దాటితే ఎంతటి వారైనా ఉపేక్షించవద్దని రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డికి సూచించారు. సోషల్‌మీడియా వేదికగా నేతలు, వారి అనుచరులు ఒకరికొకరు వ్యతిరేకంగా పోస్టులు పెట్టడంపై ఆయన సీరియస్ అయ్యారు. ఇక నుంచి అలాంటి జరగకుండా చూసుకోవాలనీ, లేదంటే నేతలే బాధ్యత వహించాలని చురకలు అంటించారు. నేతలంతా ఐక్యంగా కష్టపడి పనిచేస్తే 15 సీట్లలో గెలిచే అవకాశాలున్నాయని చెప్పినట్టు తెలిసింది.

అందుకే ఇగోలు, భేదాభిప్రాయాలు పక్కనబెట్టి తెలంగాణలో ఎక్కువ ఎంపీ సీట్లు గెలవడంపై దృష్టి సారించాలని అమిత్‌షా దిశానిర్దేశం చేశారు. సిట్టింగ్ ఎంపీలు అదే స్థానంలో పోటీచేసేందుకు ఆయన గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారని నేతలు చెప్పారు. 4 సిట్టింగ్ స్థానాలు మినహా మిగతా లోక్‌సభ స్థానాలపై నియోజకవర్గాల వారీగా ఆరా తీసినట్టు సమాచారం. అసెంబ్లీ ఎన్నికల సమయంలో మాదిరిగా కాకుండా పార్లమెంటరీ స్థానాల్లో పోటీచేసే అభ్యర్థులను ముందుగానే ప్రకటించాలనే నేతల సూచనను ఆయన సానుకూలంగా తీసుకున్నారు. సిట్టింగ్‌లు పోనూ మిగతా స్థానాల్లో సర్వే చేసి గెలుపుగుర్రాలకే సీట్లు ఇస్తామని స్పష్టం చేసినట్టు తెలిసింది. ఆ సమావేశంలో బీజేపీ ఎల్పీ నేత ఎన్నిక అంశం కూడా చర్చకు రాగా.. బీసీ సీఎం హామీ ఇచ్చిన నేపథ్యంలో అసెంబ్లీలో బీజేపీ ఎల్పీను బీసీ ఎమ్మెల్యేను చేయాలని ఆయన సూచించినట్టు వినికిడి. అలాగైతే ప్రధానం గా పాయల్ శంకర్, రాజాసింగ్ రేసులో ఉండనున్నారు. సామాజిక, ఆర్థిక కోణం, భవిష్యత్‌లో పార్టీ ఎదుగుదల కోసం బలమైన సామాజిక తరగతికి చెందిన వ్యక్తి ఇవ్వాలని కోరినట్టు తెలిసింది. దీంతో బీజేపీఎల్పీ నేత పేర్ల రేసులో మహేశ్వర్‌రెడ్డి, వెంకటరమణారెడ్డి కూడా వచ్చి చేరినట్టయింది.

# ప్రియాంకపై ఈడీ గురి



**మనీలాండరింగ్ కేసులో తొలిసారి సోనియా కుమార్తె పేరు**

న్యూఢిల్లీ: ఎన్నారై వ్యాపారవేత్త సి.సి థంపీతో ముడిపడి ఉన్న మనీలాండరింగ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) తొలిసారిగా కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ పేరును ప్రస్తావించింది. ఈ కేసుకు సంబంధించి గతంలో చార్జ్‌షీట్‌లో ఆమె భర్త రాబర్ట్ వాద్రా పేరును ఈడీ పేర్కొన్నది. ”కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ అల్లుడు రాబర్ట్ వాద్రా, ఆమె కుమార్తె ప్రియాంక గాంధీ వాద్రా ఢిల్లీకి చెందిన రియల్ ఎస్టేట్ ఏజెంట్ ద్వారా హర్యానాలో భూమిని కొనుగోలు చేశారు. వారు ఎన్నారై వ్యాపారవేత్త సి.సి థంపీకి కూడా భూమిని విక్రయించారు” అని ఈడీ తన ప్రకటనలో పేర్కొన్నది. వాద్రా, థంపీకి సామాన్య, వ్యాపార ప్రయోజనాల విషయంలో సంబంధం ఉన్నదని దర్యాప్తు సంస్థ ఆరోపించింది.

# ఫిబ్రవరి 28 నుంచి ఇంటర్ పరీక్షలు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



తెలంగాణ ఇంటర్‌బోర్డు పరీక్షల తేదీలను ప్రకటించింది. వచ్చే ఏడాది ఫిబ్రవరి 28 నుంచి మార్చి 19వ తేదీ వరకు పరీక్షలు ఫిబ్రవరి 1 నుంచి 15 వరకు ఇంటర్ ప్రాక్టికల్స్ నిర్వహించనున్నారు. ఫిబ్రవరి 28 నుంచి మార్చి 18 వరకు ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షలు నిర్వహించగా, ఫిబ్రవరి 29 నుంచి మార్చి 19 వ రకు ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం వార్షిక పరీక్షలు జరుగనున్నాయి. ఈ పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి మధ్యా హ్నాం 12 వరకు నిర్వహించనున్నట్లు తెలంగాణ స్టేట్ ఇంటర్మీడియట్ బోర్డు ప్రకటన విడుదల చేసింది. రెండో శనివారం, ఆదివారాల్లో కూడా ప్రాక్టికల్స్ రెండు సెషన్స్‌లలో జరుగుతాయి. ఉదయం సెషన్ 9 నుంచి 12 గంటల వరకు, మధ్యాహ్నాం సెషన్ 2 గంట ల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహిస్తారు. మొదటి సంవత్సరం

మిగతా 8లో..



# ఎర్రకోటపై కాంగ్రెస్ జెండా ఖాయం

**నాగ్‌పూర్ సభలో సీఎం రేవంత్‌రెడ్డి**

**మోదీ కాలం చెల్లిన మందులాంటి వారు**

**వచ్చే ఎన్నికల తర్వాత షెడ్డుకు వెళ్లక తప్పదు**

**మహారాష్ట్రలోనూ కాంగ్రెస్ గెలుపు తథ్యం**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

సాధారణ ఎన్నికల తర్వాత ఎర్రకోటపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ కాలం చెల్లిన మందులాంటి (ఎక్స్‌పైర్డ్ మెడిసిన్)వారని, ఆయన వచ్చే ఎన్నికల తర్వాత షెడ్డుకు వెళ్లడం ఖాయమని వ్యాఖ్యానించారు. రాహుల్‌గాంధీ 150 రోజులు, దాదాపు 4 వేలకు పైగా కిలోమీటర్లు భారత్ జోడో యాత్ర చేశారని, ఆ స్ఫూర్తితోనే కర్ణాటకలో, ఆ తర్వాత తెలంగాణలో కాంగ్రెస్ విజయం సాధించిందని చెప్పారు. కర్ణాటక, తెలంగాణ తర్వాత మహారాష్ట్రలో రాహుల్ ప్రవేశించారని, వచ్చే ఎన్నికల్లో మహారాష్ట్రలోనూ పార్టీ గెలుపు తథ్యమని జోస్యం చెప్పారు. నాగ్‌పూర్‌లో గురువారం జరిగిన కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన సభలో సీఎం మాట్లాడారు.

**డబుల్ ఇంజిన్ అంటే మోదీ, అదానీ** మిగతా 8లో..

# విపరీతంగా పెరిగిన చలి..

**ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యుల సూచన..**

**చలిమంటలను ఆశ్రయిస్తున్న జనాలు..**

**చలితో గుండెపోటు ప్రమాదం..**

**కరోనా ముప్పు ఇంకా తొలగిపోలేదు..**









టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

తెలంగాణలో చలి విపరీతంగా పెరిగింది. ఈశాన్య గాలుల ప్రభావం వల్ల చలి తీవ్రస్థాయిలో పెరిగిందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు కోరుతున్నారు. ఉత్తరాది నుంచి బలమైన చలిగాలులు వీయనున్న నేపథ్యంలో రానున్న రోజుల్లో చలి మరింత పెరిగే అవకాశముందని హెచ్చరించారు. ఈనెల 18నుంచి 20వరకు రాత్రి ఉష్ణోగ్రతలు 4నుంచి 10 డిగ్రీల వరకు నమోదు కావచ్చని సూచించారు. చలి రోజురోజుకు పెరగడంతో జనాలు చలిమంటలు కాస్తున్నారు.

**చలి పెరుగుతోంది..అప్రమత్తత అవసరం..**

వాతావరణంలో వేగంగా వస్తున్న మార్పులతో అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నట్లు వైద్యులు హెచ్చరిస్తున్నారు. సరైన జాగ్రత్తలు పాటించాలని సూచిస్తున్నారు. కరోనా వ్యాప్తి గతం కంటే గణనీయంగా తగ్గింది. కానీ, ఇంకా పూర్తిగా ముప్పు మాత్రం తొలిగిపోలేదు. దీంతో..ఈ చలి సమయంలో మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని వైద్యులు సూచిస్తున్నారు. ప్రధానంగా..ఈ చలి కారణంగా శరీర ఉష్ణోగ్రతలు వేగంగా తగ్గిపోతాయి. ఆ సమయంలో శరీరంలో ఎక్కువ భాగం కవర్ అయ్యే విధంగా దుస్తులు ధరించాల్సిన అవసరముంది. చలి సమయంలో వీలైనంత వరకు బయట తిరగకుండా పనులు త్వరగా ముగించుకుని ఇంటికి చేరుకోవాలి. చలికాలంలో రాత్రి వేళ గుండెపోటులు ఎక్కువగా నమోదవుతుంటాయని వైద్యులు చెబుతున్నారు. మధ్యరాత్రి.. తెల్లవారు జాముల్లో హార్ట్ ఎటాక్కు ఆస్కారం ఉంటుందని విశ్లేషిస్తున్నారు. చలికి రక్తనాళాల్లో ప్రసరణ తగ్గిపోవడం తో పాటుగా రక్తం గడ్డకట్టడంతో ఈ పరిస్థితి తలెత్తుతుందని వివరిస్తున్నారు. హృద్రోగులు, ఇతర దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలున్నవాళ్లు తప్పకుండా స్వెట్టర్స్ వేసుకుని ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. ఆస్తమా, ఊపిరితిత్తుల సమస్యలున్నవాళ్లు జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉంది. చలిగాలుల ప్రభావంతో ఇలాంటి వాళ్లు త్వరగా అనారోగ్య సమస్యలకు గురి కావొచ్చని చెబుతున్నారు. అలాంటివాళ్లు ఇబ్బందులు తలెత్తితే వీలైనంత త్వరితంగా వైద్యులను సంప్రదించి చికిత్స పొందాలని సూచిస్తున్నారు. చలికాలంలో కాలుష్య ప్రభావంతో పొగమంచుకు ఎక్కువ ఆస్కారం ఉంటుంది. మధ్యరాత్రి నుంచి తెల్లవారుజాము వరకు ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతుంటాయి. వాతావరణ పరిస్థితులను గమనించి ప్రయాణాలు సాగించడం మంచిదని..చలికాలంలో మితిమీరిన ఎక్సర్సైజులు చేయడం కూడా మంచిది కాదని వైద్యులు చెబుతున్నారు.

**ఒక్కసారిగా పెరిగిన చలి తీవ్రత**

**రాత్రి వేళ అప్రమత్తం : వైద్యుల సూచనలు..**

తెలుగు రాష్ట్రాల్లో ఒక్క సారిగా వాతావరణంలో మార్పు కనిపిస్తోంది. ప్రధానంగా తెలంగాణలో చలి తీవ్రత బాగా పెరిగింది. ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. ఆగ్నేయ భారతదేశం నుంచి తేమతో కూడిన గాలులు వీస్తుండడంతో పాటు, వాతావరణంలో తేమ శాతం ఎక్కువగా ఉండడంతో కొన్నిచోట్ల గరిష్ట, కనిష్ట ఉష్ణోగ్రతల్లో వ్యత్యాసం ఎక్కువగా కనిపిస్తోంది. రాష్ట్రంలో గరిష్టంగా ఖమ్మంలో 31.2 డిగ్రీల

మిగతా 8లో..

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం, 29-12-2023
2

# అర్హులకు లబ్ధి చేకూర్చేందుకు ప్రజాపాలన

## జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్

టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం

అర్హులకు ప్రభుత్వ పథకాల లబ్ధి చేకూర్చేందుకు ప్రజాపాలన కార్యక్రమం అమలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. గురువారం కలెక్టర్, నగరంలోని 29వ వార్డు ప్రొ. జయశంకర్ పార్క్, ముదిగొండ మండలం ఖానాపురం, నేలకొండపల్లి మండలం ఆరెగూడెం గ్రామాల్లో నిర్వహించిన ప్రజాపాలన సభల్లో పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్. వారియర్ తో కలిసి పాల్గొన్నారు. సభ ఏర్పాట్లు, కౌంటర్లు, స్వీకరించిన దరఖాస్తులు, ఏ ఏ పథకాలకు సంబంధించి దరఖాస్తుల్లో పేర్కొంటున్నది కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. రశీదు తీసుకుంటున్నది లేనిది ప్రజలను అడిగడం తో పాటు రశీదు తప్పక తీసుకొని, భద్రపర్చుకోవాలని తెలిపారు. కౌంటర్లలో విధులు నిర్వర్తించే అధికారులకు , ప్రజల నుండి వచ్చే దరఖాస్తుల్లో, అన్ని వివరాలు పొందుపర్చారా, వదిలిన వివరాలు అవసరం లేదని వదిలేశారా, పరిశీలించి తీసుకోవాలని, ప్రజల సందేహాలు నివృత్తి చేయాలని తెలిపారు. జిరాక్స్ తీసిన అప్లికేషను ఫారాలు పూరించి సమర్పించ వచ్చని తెలిపారు. సభల్లో ముందస్తుగా ప్రజాపాలన కార్యక్రమం ఉద్దేశం వివరిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజలకు పంపిన సందేశాన్ని చదివి వినిపించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజాపాలన కార్యక్రమం నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. డిసెంబర్ 28 నుంచి జనవరి 6 వరకు పని దినాలలో ప్రజా పాలన సభలు నిర్వహించేందుకు 62 బృందాలను ఏర్పాటు చేశామని అన్నారు. నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం వార్డులు/గ్రామాల్లో నిర్వహించే ప్రజాపాలన కార్యక్రమానికి ప్రజలు వచ్చి దరఖాస్తులు సమర్పించాలని, దరఖాస్తు ఫారంలు ప్రతి ఇంటికి సరఫరా చేస్తున్నామని, దరఖాస్తుదారులు ముందస్తుగానే తమ దరఖాస్తును నింపి సభ వద్దకు రావాలని కలెక్టర్ తెలిపారు. ప్రజాపాలన కార్యక్రమంలో మహాలక్ష్మి, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పథకాలకు సంబంధించి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని , కుటుంబం నుంచి ఒకరు వచ్చి దరఖాస్తు చేస్తే సరిపోతుందని, అన్ని పథకాలకు సంబంధించి కుటుంబం యూనిట్ గా ఒక దరఖాస్తు మాత్రమే సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి సభ వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటుచేసినట్లు, దరఖాస్తు నింపడంలో అధికారుల సహాయం పొందవచ్చని ఆయన తెలిపారు. ప్రజల దగ్గర ఉన్న ఆధార్, రేషన్ కార్డుల జిరాక్స్ ప్రతులు సమర్పించాలని, ఆదాయం, కమ్యూనిటీ సర్టిఫికెట్లు అడగడం లేదని ఆయన అన్నారు. దరఖాస్తుల్లో పొందుపరిచిన వివరాల డాటా నమోదు చేసుకొని, ప్రభుత్వం పథకాల అమలులో అర్హులకు వర్తింపజేస్తామని ఆయన అన్నారు. అర్హుప్రజల వద్దకు



పాలన తేవాలని, వారి వద్దకు వెళ్లి దరఖాస్తుల స్వీకరణ చేస్తున్నట్లు ఆయన అన్నారు. ప్రజాపాలన సభ సమయంలో అందుబాటులో లేని వారు ఎటువంటి ఆందోళన చెందవద్దని, 6 జనవరి వరకు తమ దరఖాస్తులు వార్డ్, గ్రామ పంచాయతీల్లో అందజేయవచ్చని ఆయన అన్నారు. షెడ్యూల్ విషయమై ముందస్తు గా టాం టాం ద్వారా స్వచ్ఛ ఆటోలు, వాహనాల ద్వారా విస్తృత ప్రచారం చేయాలని ఆయన తెలిపారు. అర్హులు ఒక్కరు మిగిలిపోకూడదని, అర్హులందరికీ ప్రభుత్వ పథకాల లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ప్రభుత్వం బాధ్యతగా, చిత్తశుద్ధితో చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమాన్ని ఒక సువర్ణ అవకాశంగా సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, జెడ్పి సిఇఓ అప్పారావు, జిల్లా గిరిజన సంక్షేమ అధికారిణి విజయలక్ష్మి, జిల్లా ఉపాధికల్పన అధికారి శ్రీరామ్, ఖమ్మం 29వ డివిజన్ కార్పొరేటర్ కె. సరిత, ఖమ్మం టౌన్ ఏసీపీ హరికృష్ణ, ఖమ్మం రూరల్ ఏసీపీ బస్వారెడ్డి, ఖమ్మం మునిసిపల్ సహాయ కమిషనర్ సత్యనారాయణ రెడ్డి, ముదిగొండ జెడ్పిటిసి దుర్గ, ఖానాపురం సర్పంచ్ ఉష, ఆరెగూడెం సర్పంచ్ రామకృష్ణ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అభయహస్తం కేంద్రాలను పరిశీలించిన ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి




టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలోని 5, 26వ వార్డుల్లో ఏర్పాటు చేసిన అభయహస్తం కేంద్రాలను ఎమ్మెల్యే పొద్దు టూరి సుదర్శన్ రెడ్డి గురువారం పరిశీలించారు. నూతనంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా చేపట్టిన 6 గ్యారంటీ దరఖాస్తుల ప్రక్రియను 26వ వార్డులో మున్సిపల్ కౌన్సిలర్ అంకు సంధ్య దాము ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేంద్రాన్ని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం గెలిచిన ఇరవై రోజుల్లో ప్రజల ముందుకు వచ్చామన్నారు.ప్రతీ వారుల్లో,గ్రామాలల్లో కౌంటర్లు ఏర్పాటు చేశామన్నారు. అభయ హస్తం పథకానికి సంబందించిన దరఖాస్తు ఫారాలను ఆన్లైన్లో తీసుకోవాల్సిన పనిలేదని ప్రభుత్వమే ఇస్తుందని తెలిపారు.దరఖాస్తు ఫారాలలో తప్పులు లేకుండా భర్తీ చేసి కేంద్రాలలో గల కౌంటర్లలో ఇవ్వాలని సూచించారు.రేషన్ కార్డు లబ్ధి దారులకు సన్న బియ్యం ఇవ్వడానికి కృషిచేస్తామన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను తప్పకుండా నెర వేరుస్తామన్నారు.అధికారులు ప్రజలతో సంయమనంగా వ్యవహరించాలని సూచించారు.ఈ కార్య క్రమంలో ఆర్డీవో రాజాగౌడ్, మున్సిపల్ చైర్ పర్సన్ తూము పద్మావతి,తహసీల్దార్ గంగా ధర్,మున్సిపల్ కమిషనర్ ఖమర్ హైమద్,తూము శరత్ రెడ్డి,దాము,నవీన్ తదితరులు ఉన్నారు.

# అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల పక్షపాతి అని కాంగ్రెస్ పార్టీ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్ తూము శరత్ రెడ్డి కొనియాడారు. గురువారం బోధన్ పట్టణంలోని హెడ్ పోస్ట్ ఆఫీస్ వద్ద కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్ పర్సన్ తూము పద్మావతి చేతుల మీదుగా పార్టీ జండా ఆవిష్కరించి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కౌన్సిలర్ తూము శరత్ రెడ్డి మాట్లాడారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కరంటు బిల్లు కట్టొద్దని ప్రజలను రెచ్చగొట్టడం సరికాదన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజలు ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నారన్నారు. గత 10ఏళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు చేసిందేమీ లేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను తప్పకుండా అమలు చేస్తామని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజలు ప్రజా కంటక పాలన నుండి ప్రజా పాలన వైపు అడుగులు వేస్తున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎన్నో సంవత్సరాల తరబడి పార్టీకి సేవలు అందిస్తున్న సీనియర్ నాయకులను శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ ఎల్లం, పట్టణ కార్యనిర్వాహక అధ్యక్షుడు హరికాంత్ చారి, నాయకులు హనుమంతరావు, దాము, కలీం, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంఈఓ కార్యాలయం ముందు ఏబీవీపీ నాయకుల ధర్నా

## విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలి...



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

పట్టణంలోని మండల విద్య శాఖ అధికారి కార్యాలయం ఎదుట ఎబివిపి బోధన్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ జోనల్ ఇంఛార్జి ప్రవీణ్ మాట్లాడుతూ బోధన్ మండల కేంద్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు సరిపడా మరుగుదొడ్లు లేక పోవడంతో విద్యార్థులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే విద్యార్థులకు సరిపడు మరుగుదొడ్లను ఏర్పాటు చేయాలని కోరారు. క్లీనర్, అటెండర్, కంప్యూటర్ ఆపరేటర్లను నియమించాలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని అందించాలని కోరారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఏబీవీపీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు ప్రశాంత్, నవదీప్, సూదకర్, నాగరాజు, ప్రేమ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# ముకుంద చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు



టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం

27వ డివిజన్ శ్రీనివాస నగర్ పెట్రోల్ బంక్ వెనుక స్థలంలో ముకుంద చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలను ముకుందా చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ చెరుకూరి రాజీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు . ఈ ముగ్గులు పోటీ కార్యక్రమానికి జడ్జిగా ఎర్రం స్వరూప రాణి బాధ్యత వహించారు. ఈ ముగ్గుల పోటీలో అత్యధిక సంఖ్యలో మహిళలు పాల్గొని విజయవంతం చేశారు. అనంతరం ప్రథమ , ద్వితీయ , తృతీయ బహుమతులతో పాటు పోటీలో పాల్గొన్న మహిళలందరికీ కన్సోలేషన్ బహుమతులు అందజేశారు . ఈ కార్యక్రమంలో పరుచూరి సేవా సమితి శ్రీ లక్ష్మీ హరిహరపుత్ర సేవాసమితి ఖమ్మం అధ్యక్షులు పరుచూరి రాము , అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సేవాసమితి ఉమ్మడి రాష్ట్రాల అధ్యక్షులు గుత్తా చంద్రశేఖర్ , రాష్ట్ర గౌడ సంఘం వైస్ ప్రెసిడెంట్ అమరగాని వెంకటేశ్వర్లు , తెలంగాణ రాష్ట్ర అవోప వైస్ ప్రెసిడెంట్ చెన్నకేశవ రావు , విజయీభవ ట్రస్ట్ కోదాడ రాజశేఖర్ , కిట్టు , సాయి భజన మండలి నాగేశ్వరరావు , నున్న కృష్ణప్రియ , ఎం లక్ష్మీ , చిత్తలూరి నరసయ్య , మైలవరపు సంతోష కుమార్ తదితరులు పాల్గొన్నారు . ఫస్ట్ బహుమతి ఓరుగంటి వాసవికి రైస్ కుక్కర్ , రెండవ బహుమతి సిహెచ్ సుగుణకు పప్పు కుక్కర్ , మూడవ బహుమతి ఓలం వాణి కి 1,000 రూపాయలు విలువగల పట్టు చీరను అందజేశారు .

## ప్రజా పాలనలో నిజమైన లబ్ధిదారులకు 6 గ్యారంటీలను వర్తింపజేసి

# ఆర్థిక చేయూత అందిస్తాం



## పాలకుర్తి ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

అర్హులకు అన్ని పథకాల అమలుకు ప్రభుత్వం ప్రజాపాలన తో శ్రీకారం...అభయహస్తం 6 గ్యారంటీలతో ప్రగతి పథం సకల జనహితం కానుందని, అర్హులైన పేదవారికి ఆర్థిక చేయూత కు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని పాలకుర్తి శాసనసభ సభ్యురాలు మామిడాల యశశ్విని రెడ్డి తెలిపారుగురువారం ఉదయం పాలకుర్తి నియోజకవర్గం మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మండలంలోని పత్తేపురం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజా పాలనకార్యక్రమానికి ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముఖ్యమంత్రి సందేశాన్ని తెలియజేస్తూ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. మనది ప్రజా ప్రభుత్వమని, అసలైన అర్హులకు 6 గ్యారంటీలను ఖచ్చితంగా వర్తింప చేస్తామన్నారు. డిసెంబర్ 28 వ తేది నుండి 2024 జనవరి 6 వ తేదీ వరకు ప్రజాపాలనతో అభయ హస్తం గ్యారంటీలకు దరఖాస్తుల స్వీకరణ ప్రతి గ్రామంలో,వార్డుల్లో నిర్వహించబడుతుందన్నారు. మహాలక్ష్మి, గృహజ్యోతి, రైతు భరోసా, చేయూత, ఇందిరమ్మ ఇండ్లు,అభయ హస్తం లాంటి ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుకు ఒకటే దరఖాస్తులో అన్ని నింపాల్సి ఉంటుందని, అవసరమగు జిరాక్స్ కాపీలను వెంట జత చేయాలని, అధికారులకు మధ్య దళారులకు ఎవరికి ఒక్క రూపాయి కూడా ఇవ్వవద్దని, దరఖాస్తును కూడా ప్రభుత్వమే అందిస్తుందని, ప్రభుత్వం మంజూరు చేసే సంక్షేమ పథకాలకు ఎవ్వరికీ డబ్బులు ఇవ్వాల్సిన అవసరం లేదని, మిమ్మల్ని అడిగితే, ఇబ్బందులకు గురి చేస్తే నేరుగా ఫిర్యాదు చేయాలన్నారు. ప్రభుత్వం ఏర్పడిన 20 రోజులలోనే 2 పథకాలను విజయవంతంగా అమలు చేసుకుంటున్నామని, మిగతా పథకాలను 100 రోజుల్లో అమలు చేస్తామని పార్టీలకు అతీతంగా లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా చేపడతామన్నారు. ప్రభుత్వ పథకాలు దుర్వినియోగం కాకుండా అధికారులు బాధ్యతాయుతంగా తమ కర్తవ్యాలను నిర్వర్తించాలని కోరారు లబ్ధిదారుల దరఖాస్తులను పూర్తిస్థాయిలో పరిశీలించాలని అర్హులైన పేదలకు 6 గ్యారంటీలను వర్తింప చేయాలని, పెండింగ్లో ఉన్న పనులను అన్నిటిని సకాలంలో పూర్తి చేస్తామన్నారు.6 గ్యారంటీల సంక్షేమ ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి తెలిపారు. అనంతరం కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు, చెక్కులను అందజేసి, ప్రాంగణంలో ఏర్పాటు చేసిన దరఖాస్తుల స్వీకరణ స్టాల్స్ ను ఎమ్మెల్యే రిబ్బన కట్ చేసి ప్రారంభించి దరఖాస్తుదారుల నుండి ఫారాలను స్వయంగా స్వీకరించారు. పాఠశాల తరగతి గదిలోకి వెళ్లి చిన్నారులతో కాసేపు ముచ్చటించి రోజు క్రమం తప్పకుండా బడికి రావాలని మంచిగా విద్యభ్యాసన చేయాలని వారితో సమానంగా బెంచ్ పై కూర్చునారు. ఈ కార్యక్రమంలో సర్పంచి సోమలక్ష్మి, ఎంపీపీ చిన్న అంజయ్య, జడ్పిటిసి శ్రీనివాస్, పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, వైస్ ఎంపీపీ శ్యాంసుందర్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు షేక్ అంకుష్, డి సి ఓ ఖుర్షిద్, ఎంపీడీవో కుమార్, డి.ఈ మధుసూదన్, మెడికల్ ఆఫీసర్లు పంచాయతీ కార్యదర్శులు, అధికారులు ప్రజా ప్రతినిధులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# ఆరు గ్యారంటీ స్కీం లు అమలు చేసి ఇచ్చిన మాట నిలబెట్టుకుంటాం

## తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క



టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నెరవేర్చి ఇందిరమ్మ రాజ్యాన్ని తీసుకువస్తామని తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీల్లో భాగంగా ఆరు గ్యారంటీ స్కీం లను అమలు చేసే దిశగా ప్రజాపాలన కార్యక్రమాన్ని గురువారం రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా ప్రారంభించారు.ఈ క్రమంలో రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్మెట్ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో ప్రజా పాలన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా విచ్చేసి ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి తో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ తెలంగాణ ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అభయహస్తం పేరుతో మహాలక్ష్మి రైతు భరోసా ఇందిరమ్మ ఇల్లు గృహజ్యోతి చేయూత వంటి పథకాలు ప్రవేశపెడుతుందన్నారు. ప్రజా పాలనలో ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి అర్హులైన నిరుపేదలందరికీ లబ్ధి చేకూరుస్తామన్నారు. మాట ఇస్తే మడమ తిప్పని నైజం కాంగ్రెస్ పార్టీ దన్నారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ప్రతి ఒక్క వాగ్దానాన్ని నెరవేర్చి మాట నిలబెట్టుకుంటామన్నారు.ఈ సందర్భంగా అబ్దుల్లాపూర్మెట్ ఎంపిపి బుర్ర రేఖ మహేందర్ గౌడ్,టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూదన్ రెడ్డి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి లను శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ గౌతమ్, రాచకొండ కమిషనరేట్ సిపి జి. సుధీర్ బాబు,జెడ్పిటిసి బింగి దేవదాస్ గౌడ్, సర్పంచ్ కిరణ్ గౌడ్, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ అధ్యక్షులు భాస్కర్ చారి,కాంగ్రెస్ పార్టీ నాయకులు పార్టీ శ్రేణులు గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం,
29-12-2023


# ప్రతి ఇంటా సంక్షేమం,ప్రతి పథకం ప్రజాపక్షం





## కాంగ్రెస్ పార్టీ తోనే పేదోడి ఇంట వెలుగులు..

### సంక్షేమ పథకాల కొరకై ఏర్పాటు చేసిన దరఖాస్తు కేంద్రాలను పరిశీలించిన శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలపై మహిళలకు వివరించారు..28 డిసెంబర్ 2023 నుండి 6 జనవరి 2024 వరకు ప్రజల నుండి దరఖాస్తుల స్వీకరణ..దరఖాస్తులను అధికారులే ఉచితంగా అందజేస్తారు, ఒక్కరు కూడా ఎవరికి ఒక్క రూపాయి ఇవ్వాల్సిన అవసరం లేదని వారు స్పష్టం చేశారు.తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు అందేలా ప్రతిఒక్క కాంగ్రెస్ కార్యకర్త సైనికుడిలాగా పని చేయాలని,ప్రతి కేంద్రంలో కాంగ్రెస్ కార్యకర్త పర్యవేక్షించాలని పిలుపునిచ్చారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్..

శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని అనేక చోట్లా ఏరాటు చేసిన కేంద్రంలోని ఏర్పాట్లను జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ప్రజలందరూ ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలి,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టినటువంటి ప్రజాపాలన కార్యక్రమం నేటి నుంచి జనవరి 6 వ తేదీ వరకు ప్రభుత్వం చేపట్టిన 6 గ్యారంటీల పథకాలు అర్హులైన పేద ప్రజలకు అందించే విధంగా అధికారులు,ప్రజాప్రతినిధులు సమన్వయంతో కృషి చేయాలన్నారు.ప్రజల నుంచి మహాలక్ష్మి,అభయ హస్తం,రైతు భరోసా,ఇందిరమ్మ ఇండ్లు,గృహజ్యోతి,చేయూత పథకాలకు సంబంధించిన దరఖాస్తులను నియోజకవర్గ పరిధిలో ఏర్పాటు చేసిన కేంద్రాల వద్ద దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని,రాజకీయాలకు అతీతంగా లబ్దిదారులను ఎంపిక చేయాలని తెలిపారు.క్షేత్రస్థాయిలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని,అర్హులైన లబ్ధిదారులందరు దరఖాస్తు చేసుకుని ప్రభుత్వం అందించే పథకాలను సద్వినియోగ పరుచుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు,డివిజన్ అధ్యక్షులు, మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.....

## ఘనంగా అయోధ్య పూజిత అక్షింతల శోభాయాత్ర



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలో అయోధ్య పూజిత అక్షింతల శోభాయాత్రను శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గురువారం పట్టణంలోని ఆచన్ పల్లి కమాన్ నుండి శ్రీ ఏకచక్రేశ్వర శివాలయం వరకు శోభయాత్ర నిర్వహించారు. మహిళలు మంగళ హారతులతో, మేళ తాళాలు, కోలాటల నృత్యాలతో జైశ్రీరామ్ నామస్మరణలతో ప్రధాన రహదారి వెంట పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు. పూజిత అక్షింతలకు పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించి హారతులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సురేష్ ఆత్మరం మహరాజ్ , ఉదయ్ శర్మ ,గణేష్ శర్మ,భక్తులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

### నెల రోజుల క్రితం తండ్రి గుండె పోటుతో మృతి



టైమ్స్ ఆఫ్ వార్త - రామాయంపేట/ మెదక్

మెదక్ జిల్లాలోని రామాయంపేట మండలం సుతార్ పల్లి రోడ్ వద్ద ఎదురెదురుగా రెండు ద్విచక్ర వాహనాలు డీ కొనడంతో ధర్మారం గ్రామానికి చెందిన యువకుడు అక్కడిక్కడే మృతి చెందాడు. మృతి చెందిన యువకుడు ప్రగతి ధర్మారం గ్రామానికి చెందిన సురేష్ గా గుర్తించారు. సురేష్ తండ్రి నెల రోజుల క్రితం గుండె పోటుతో మృతి చెందగా గురువారం కొడుకు చనిపోవడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. అనంతరం పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## చెట్టుకు ఉరి వేసుకుని యువకుడు అత్మహత్య



టైమ్స్ ఆఫ్ వార్త - కొల్చారం మెదక్

మెదక్ జిల్లా కొల్చారం మండలంలోని పోతిరెడ్డిపల్లి లో దూదేకులా యాదుల్ వయసు (35) ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికుల సమాచారం మేరకు దూదేకుల యాదుల్ గత కొంత కాలంగా చికెన్ సెంటర్ నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. కొంత కాలంగా యాదుల్ ఆర్థిక ఇబ్బందులతో భాదపడుతున్నాడు. యాదుల్ గురువారం తన వ్యవసాయ పొలం వద్ద చెట్టుకు ఊరి వేసుకుని చనిపోయాడు. యాదుల్ కు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకున్నారు.

## ప్రభుత్వ పథకాలు బీద ప్రజలకు చేరాలి..

### ఎమ్మెల్యే తోటా లక్ష్మీకాంతరావు



టైమ్స్ ఆఫ్ వార్త - బిచ్కుంద

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఆదుకోవాలని ఉద్దేశంతో ఆరు గ్యారెంటీ పథకాలను ప్రవేశపెట్టింది .గురు వారం అప్లికేషన్లు ప్రారంభం కావడంతో బిచ్కుంద మండల కేంద్రం లో జుక్కల్ శాసన సభ్యులు తోట లక్ష్మీకాంతరావు సందర్శించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు పథకాలను బీద ప్రజలకు అందే విధంగా చూడాలని, ఆరు పథకాలపై ప్రజ లకి అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ఈ కార్య క్రమంలో ఎమ్మార్వో లక్ష్మణ్ ,ఎంపీ టీ సీ అవార్ సురేష్ ,సర్పంచ్ రేఖ రాజు, గ్రామ పంచాయతీ సెక్రటరీ, పాలకవర్గం తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోండి.. జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



టైమ్స్ ఆఫ్ వార్త -బిచ్కుంద.

ప్రజలకు చేరువగా పాలనను అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం, ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ జితేష్ విపాటిల్ కోరారు. గురువారం బిచ్కుంద మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన శిబిరాన్ని పరిశీలించారు. ప్రతి సంక్షేమ కార్యక్రమం బీదవారికి అదే విధంగా కృషి చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం ఫారం లోని నింపుతున్న విధానాన్ని చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఎమ్మార్వో లక్ష్మణ్ గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## మా సంకల్పం.. వికసిత భారత్




టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్

అభివృద్ధి చెందిన భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో భాగంగా గురువారం గాంధారి మండలంలోని రాంపూర్ గడ్డ మరియు గండివేట్ గ్రామాలలో కేంద్ర ప్రభుత్వ పథకాలపై వివిధ శాఖల అధికారులు వివరించారు. కెనరా బ్యాంకు మేనేజర్ వివిధ బ్యాంకు రుణాలపై గ్రామస్థులకు వివరించారు. వ్యవసాయశాఖ వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ(ఆత్మ) అసిస్టెంట్ టెక్నాలజీ మేనేజర్ రవికుమార్ మాట్లడుతూ పి.యం.కిసాన్ సమ్మాన్ నిధి పథకం గూర్చి, ఈ కేవైసీ చేయించుకోవాలని తెలిపారు. మరియు పంటలపై డ్రోన్ తో మందుల పిచికారి గురించి డ్రోన్ ప్రదర్శన ద్వారా రైతులకు ప్రయ్శోగాత్మకంగా చూపించడం జరిగింది. కార్యక్రమం లో, ఆరోగ్యశ్రీ శాఖ అధికారి జయవర్ధన్ , ఆశ కార్యకర్తలు, గ్రామస్తులు మరియు రైతులు పాల్గొన్నారు.

## మండలంలో ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు పర్యటన

టైమ్స్ ఆఫ్ వార్త రామాయంపేట మెదక్



మెదక్ జిల్లా రామయంపేట మండల కేంద్రంలో గురువారం మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ రోహిత్ రావు పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించనున్న మండల సర్వ సభ్య సమావేశంలో పాల్గొంటారని ఎంపీడీఓ ఉమాదేవి తెలిపారు. అనంతరం మండలంలోని వివిధ గ్రామాలకు సంబంధించిన కళ్యాణ లక్ష్మి, షాధి ముభారక్ చెక్కులు పంపిణీ చేయనున్నారని తెలిపారు.

## భారతీయుల వాయిస్ కోసం ఏర్పాటు చేయబడిందే కాంగ్రెస్

### జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్

### ఘనంగా కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకలు



టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం

భారతీయుల కోసం 'భారతీయుల వాయిస్'గా పనిచేయగల రాజకీయ వేదికను ఏర్పాటు చేయడం, తద్వారా భారతీయుల మనోవేదనలు బ్రిటీష్ వారికి చేరతాయని భావించిన ఏ ఒ హ్యూమ్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి 1885లో ఐ ఎన్ సీ ని స్థాపించారని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ గుర్తు చేశారు. ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో పార్టీ శ్రేణులతో కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ.. ఐ ఎన్ సీ కి ముందు దీనిని ఇండియన్ నేషన్ యూనియన్ గా ఉండేదని తెలిపారు. భారత జాతీయ కాంగ్రెస్ ముందున్న సంస్థలన్నీ ఏదో ఒక ప్రయోజనం కోసం ఏర్పడినవే అని అవన్నీ ఏదో ఒక ప్రాంతానికి పరిమితమై స్థానిక సంస్థల పట్ల దృష్టి సారించాయి యని తెలియజేసారు. జాతీయస్థాయిలో ప్రజాస్వామ్యాన్ని ప్రతిబింబించే సంస్థను ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకతను కొందరు జాతీయ నాయకులు గుర్తించి దీంతో దూరదృష్టి కలిగిన రాజకీయవేత్తలు దేశవ్యాప్త సంస్థను ఏర్పాటు చేయాలని భావించారనీ గుర్తు చేశారు. అలా ఏర్పాటు చేయబడిన భారత జాతీయ కాంగ్రెస్ నేటికీ ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు మనుషుల మధ్య ప్రేమానురాగాలను పంచేందుకు శత విధాల ప్రయత్నిస్తుందని తెలిపారు. నాడు ఇందిరాగాంధీ సారథ్యంలో పేదరికాన్ని నిర్మూలించేందుకు గరీబి హఠావో నినాదం ఇస్తే నేడు రాహుల్ గాంధీ సోనియా గాంధీ సారధ్యంలో ఆరు గ్యారెంటీ పథకాల పేరుతో ప్రజలందరికీ సంక్షేమ పథకాలను అందించేందుకు కాంగ్రెస్ కంకణం కట్టుకుందని తెలిపారు. ఆల్ ఇండియా కాంగ్రెస్, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సూచనలను పాటిస్తూ కాంగ్రెస్ లక్ష్యాన్ని చేరేందుకు పార్టీ శ్రేణులు కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా ఐ ఎన్ టి యు సి అద్యక్షులు కొత్తా సీతారాములు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు రాయల నాగేశ్వరరావు, వడ్డెబోయిన నరసింహారావు, రామూర్తి నాయక్, సాధు రమేష్ రెడ్డి, రాష్ట్ర మైనారిటీ నాయకులు రబ్బానీ, జిల్లా మైనారిటీ, కిసాన్ అద్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, మొక్కా శేఖర్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు చోటా బాబా, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్, బోజెడ్ల సతీష్, కార్పోరేటర్లు లకావత్ సైదులు నాయక్, దుద్దుకూరి వేంకటేశ్వర్లు, మలీదు వేంకటేశ్వర్లు తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

స్థానిక మండల కేంద్రంలోని దాశరథి సెంటర్ లో కాంగ్రెస్ పార్టీ 139 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షులు మారబోయిన వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డోర్నకల్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గునిగంటి కమలాకర్,జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లూరి కృష్ణ రెడ్డి,హాజరై పార్టీ జెండాను ఆవిష్కరించారు ఈసందర్భంగా గునిగంటి కమలాకర్ మాట్లాడుతూ దేశ సమగ్రతను కాపాడటంలో విదేశీ శక్తులకు వ్యతిరేకంగా ఇందిరాగాంధీ కొట్లాడారని కొనియాడారని తమ ప్రాణాలను బలిగొన్నా దేశ ప్రజల కోసం, దేశ అభ్యున్నతికి రాజీవ్ గాంధీ ఎంతో కృషి చేశారన్నారు ప్రపంచ దేశాల ముందు శక్తివంతమైన దేశంగా భారత్‌ను నిలబెట్టారన్నారు ఈ కార్యక్రమానికి మండల నాయకులు బిక్కు నాయక్,వడ్లకొండ ఆదాం, కాంగ్రెస్ పార్టీ మహిళా మండల అధ్యక్షురాలు జంపాల శోభ, టీజేఏసీ కన్వీనర్ గాడి పెల్లి అనిల్, వైస్ ఎంపీపీ పిల్లి వీరన్న, బానోత్ రవి, దాసరి శీను,సూదగని నగేష్, దేశగాని రవి, మేకపోతుల మధు, దాసరి శీను,ఉప్పలయ్య, రఫీ, దుండి వెంకన్న,మొగలగాని రాములు, కంచన పెల్లి వెంకన్న, భానోత్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (30-12-23)fff_times of varha main (13-2).qxd 12/29/2023 5:35 AM Page 4





# ప్రజాపాలన సదస్సును ప్రారంభించిన ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

**పలు గ్రామాల్లో కొనసాగిన సదస్సులు....**

**జనాలతో క్రిక్కిరిసిన సదస్సులు...**

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఏడపల్లి మండలంలోని బాపునగర్ గ్రామంలో సాయిబాబా టెంపుల్ లో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ప్రజాపాలన సదస్సుకు స్థానిక ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ప్రారంభించారు. ఈమేరకు బుధవారం ఆరు గ్యారంటీల అమలు కోసం ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించి, వారికి రశీదులు అందించారు. ఈసందర్భంగా భాపూనగర్, జమ్లం, పోచారం,ధర్మారం గ్రామాల్లో ప్రజాపాలన సదస్సులు కొనసాగాయి. ఈసందర్భంగా ఎమ్మెల్యేకు గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ... ప్రభుత్వ పాలనను ప్రజలకు చేరువ చేసి, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చడమే ప్రజా పాలన ధ్యేయమని ఆయన స్పష్టం చేశారు. వచ్చేనెల 6వ తేదీ వరకు దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని, అర్హులైన వారందరు. ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రజలకు మేలు చేకూర్చాలనే ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా ప్రతిపక్షాలు నిర్మాణాత్మక సలహాలు,సూచనలు చేయాలని హితవు పలికారు. ఎమ్మెల్యే వెంట బోధన్ ఆర్డీఓ రాజాగౌడ్, బోధన్ మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్, జిల్లా వ్యవసాయ అధికారి వాజిద్ హుస్సేన్, ఎంపీడీఓ గోపాలకృష్ణ, తహసీల్దార్ మోతిసింగ్,జిల్లా మైనార్టీ నాయకులు తహెర్ బిన్ హుందాన్, సర్పంచ్ లు మేగవత్ సునీత రవి, విజయ్ కుమార్,ఉపసర్పంచ్ లు, ఎంపిటిసిలు,సెక్రటరీ లు స్వర్ణలత,స్వప్న ప్రియ, కాంగ్రెస్, పార్టీ మండల అధ్యక్షులు పులి శ్రీనివాస్,లింగం,స్థానిక ప్రజాప్రతినిధులు,నాయకులు, వివిధ శాఖల అధికారులు,అంగన్వాడీ టీచర్స్,ఆశవర్కర్లు,తదితరులు ఉన్నారు.





## నేడు డయల్ యువర్ డిఎం



టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

ఆర్.టి.సి సంస్థ ప్రయాణికులకు మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు ప్రజల నుండి విలువైన సలహాలు సూచనలు స్వీకరించేందుకు నేడు డయల్ యువర్ డిఎం కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని హయత్ నగర్ బస్ డిపో 1 మేనేజర్ జలగం విజయ్ తెలిపారు. హయత్ నగర్ బస్ డిపో పరిధిలోని ప్రయాణికులు ఈరోజు సాయంత్రం 4 గంటల నుండి 5 గంటల వరకు 9959226138 నంబరుకు కాల్ చేసి సంస్థ అందిస్తున్న సేవలు భవిష్యత్తులో ప్రయాణికులకు ఎలాంటి సేవలు అందించాలో వారు తమ విలువైన సలహాలు సూచనలు అందించాలని డిఎం విజ్ఞప్తి చేశారు. ఆర్టీసీ సంస్థ ప్రయాణికుల సేవలో తరిస్తుందని ప్రయాణికులే తమ సంస్థకు ముఖ్య భూమిక అన్నారు. ప్రయాణికుల ఆదరాభిమానాలతోనే ఆర్టీసీ సంస్థ మనుగడ సాధ్యమన్నారు. దశాబ్దాల చరిత్ర కలిగిన ఆర్టీసీ సంస్థ ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తూనే ఉంటుందన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకై ఏబీవీపీ ఆధ్వర్యంలో ధర్నా, రాస్తారోకో



టైమ్స్ ఆఫ్ వార్త ౹- బాన్సువాడ:

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఎబివిపి) బాన్సువాడ శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల విషయమై బాన్సువాడ బస్టాండ్ వద్ద గురువారం రాస్తారోకో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా కన్వీనర్ కృష్ణ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి పాఠశాలల్లో దాదాపుగా 11వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉండడం దీన్ని వెను వెంటనే భర్తీ చేయాలని,ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి చాలా పాఠశాలల్లో 500 మంది విద్యార్థులు ఉన్న చోట ఒకటే మూత్రశాల,మరుగుదొడ్లు ఉండడం సిగ్గుచేటని,మధ్యాహ్నం మిడ్ డే మిల్స్ పౌష్టి కరంగా లేకపోవడం ద్వారా విద్యార్థులు అస్వస్థకు గురైనటువంటిది గత ప్రభుత్వంలో చూశాం. అందుకని దానిని పునరావృతం కాకుండా పౌష్టిక ఆహారం అందించాలని,శిథిలావస్థలో చాలా పాఠశాలలు ఉండి కూల్పోతున్నటువంటి పరిస్థితి ఇదే కామారెడ్డి జిల్లాలో చాలా ఉన్నాయి. విద్యా రంగ సమస్యల పైన వెనువెంటనే బోధన, బోధ నేతర,సిబ్బందిని స్యావెంజర్ల ఉద్యోగాలను భర్తీ చేస్తూ ప్రభుత్వం విద్యార్థులకు అన్ని సాకార్యలతో, నాణ్యమైన విద్యను అందించాల్సిందిగా డిమాండ్ చేస్తు న్నాం. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా దశలవారీగా ఉద్యమాలు ఉధృతం చేస్తామని ఏబీవీపీ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించింది. ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ డి కన్వీనర్ శ్రీకాంత్,నగర కార్యదర్శి హను తేజ్,జోనల్ ఇంచార్జ్ జేశ్వంత్,ఆనంద్ అరవింద్,అభితేజ్,అరవింద్, నాగేష్ ,సిద్ధు,అజయ్, అభిషేక్, రాకేష్,తదితరులతో పాటు విద్యార్థిని విద్యార్థులు ఏబీవీపీ నాయకులు,కార్యకర్తలు, పాల్గొన్నారు.

## మేరు సంఘ భవన వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే ధన్పాల్




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ నగరం లోని ఆదర్శ్ నగర్ లో గల మేరు సంఘ భవనం 20వ వార్షికోత్సవం లో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా పాల్గొన్నారు. ఇందులో భాగంగా ఏర్పాటుచేసిన 2024 నూతన సంవత్సర క్యాలండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అదే విధంగా కేక్ కట్ చేసి,2024 నూతన క్యాలండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ధన్పాల్ సూర్య నారాయణ మాట్లాడుతూ గత 20 సంవత్స రాలుగా మేరు కులస్థులతో తనకున్న అనబంధాన్ని, మేరు కులస్తుల సమస్యలు, సాధక బాధకాలు తనకు తెలుసునని మేరు కులవృత్తి దారులకు కార్పొరేషన్ ఏర్పాటు, టైలర్ షాపులకు ఉచిత విద్యుత్తు, నిరుపేద మేరు కులస్తులందరికీ ఉచిత జూకీ మిషన్లు పంపిణీ చేయించే విధంగా ప్రభుత్వం ద్వారా ప్రయత్నిస్తానని తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మేరు సంఘం అధ్యక్షుడు సోమ హన్మంతరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు పోల్కం గంగాకిషన్, వెన్ను సుదర్శ న్, నగర అధ్యక్షుడు దశరథ్, జిల్లా, నగర కార్యదర్శులు కొట్టురు దేవదాస్, బుర్ర అశోక్, జిల్లా,నగర కోశాధికారులు కొట్టూరు చంద్ర కాంత్, యెన్ను సుదర్శన్, ఉపాధ్యక్షులు సత్యం, సుదీర్, రాయి మోహన్, జిల్లా ఉపాధ్యక్షులు పార్థ సారధి, రెబ్బా ఆనంద్, గడ్డం నరేందర్, అనుబంధ సంఘాల నాయకులు పది తర్వాల అధ్యక్ష కార్యదర్శులు సభ్యులు పాల్గొన్నారు.

## ఇరుముడితో కిష్టాపూర్ నుండి శబరిమలై



టైమ్స్ ఆఫ్ వార్త ౹ బాన్సువాడ:

అఖిలభారతి అయ్యప్ప ధర్మ ప్రచార సభ తెలంగాణ స్టేట్ పి ఆర్ ఓ కర్కసిద్దు గురువారం ఇరుముడి కట్టుకొని కిష్టాపూర్ నుండి శబరిమల బయలుదేరడం జరిగింది. బాన్సువాడ బెజుగం శంకర్ గురుస్వామి ఆశీర్వాదంతో వారి చేతుల మీదుగా ఇరుముడి కట్టుకొని బయలుదేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో వీరప్ప గురు స్వామి,కల్ల సాయిలు స్వామి,దేవిదస్ స్వామి, నిఖిల్ స్వామి,రాజు స్వామి, హరివంశ్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బాలికల కళాశాలను సందర్శించిన ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్

**విద్యార్థులు క్రమశిక్షణతో విద్య ద్వార మీ లక్ష్యాలను చేరుకోవాలీ**

**ఎమ్మెల్యే మురళి నాయక్**

**డాక్టర్ మురళి నాయక్ని ఘనంగా సన్మానించిన**


**కళాశాల ప్రిన్సిపల్ పాక్కుల సదానందం**



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలికల మహబూబాద్ కు గౌరవనీయులు డాక్టర్ మురళి నాయక్ మహబూబాబాద్ శాసనసభ్యులు సందర్శించారు. విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ.. శాసనసభ్యులుగా ఎన్నికైన తర్వాత మొదటిసారిగా, ఈ బాలికల కళాశాలకు రావడం సంతోషకరంగా ఉందన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో కూడుకున్న విద్య ద్వారా మీ లక్ష్యాలను చేరుకోవాలని, అవి సాధించడానికి నిరంతరం ప్రయత్నిస్తూనే ఉండాలని అన్నారు. నేను సైతం విద్యా అవకాశాలు పొందడానికి ఎంతో ప్రయత్నించి నా లక్ష్యాన్ని చేరుకున్నానని ఒక డాక్టర్ గా, ఒక ఎమ్మెల్యేగా మీ ముందు మార్గదర్శకత్వాన్ని ఇస్తున్నానంటే దాని వెనుక ఎంతో శ్రమ, పట్టుదల ఉందని అన్నారు .కళాశాల క్రీడల కొరకు స్థలాన్ని ఇతర సమస్యలను, త్వరలోనే పరిష్కరిస్తానని అన్నారు. కళాశాల ప్రిన్సిపల్ పొక్కుల సదానందం అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ సన్మాన కార్యక్రమంలో డాక్టర్ మురళి నాయక్ ని ఘనంగా సన్మానించారు. అనంతరం కళాశాల వివిధ గ్రూపులలో ప్రతిభ కనబరిచిన ఆర్ సానియా, బి వెన్నెల, జి నికిత ,టి యమున, బి లయ విద్యార్థులకు నోటుబుక్కులను బహుకరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పొక్కుల సదానందం, చుక్కల ఉదయ చందర్, మహమ్మద్ ఖలీల్ ఎన్ ఎస్ ఎస్ పి ఓ జె స్వాతి, పర్వీన్ బేగం ,స్వరూప రాణి ,రవికిరణ్ , అధ్యాపక అధ్యాపకేతర బృందం విద్యార్థి బృందం పాల్గొన్నారు....

## ప్రజా పాలనలో మెదక్ మున్సిపల్ చైర్మన్



టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్

మెదక్ మున్సిపల్ పరిధిలోని ఆరంగాబాద్ లో ప్రజా పాలన కార్యక్రమాన్ని గురువారం ఉదయం శ్రీకారం చుట్టారు. ఈ సంద ర్భంగా వారు ప్రభుత్వం అందించే ఆరు గ్యారెంటీ పథకాల దర ఖాస్తులను స్వీకరించారు. ఈ కార్య క్రమంలో మున్సి పల్ చైర్మన్ చంద్ర పాల్, వైస్ చైర్మన్ మల్లి ఖార్జున్ గౌడ్, మున్సిపల్ కమీషనర్ జానకి రామ్ సాగర్, స్థానిక కౌన్సిలర్ భీమరి కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

## కూకట్పల్లిలో ఘనంగా కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**పార్టీ జెండా ఆవిష్కరించిన బండి రమేష్..**

**ఘనంగా పి జె ఆర్ వర్ధంతి.. నివాళులర్పించిన బండి రమేష్.....**




టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిందే చేస్తది చేసేదే చెప్తది అని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ అన్నారు. కూకట్పల్లి నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యక్రమం మూసాపేట్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో మూసాపేట్ జిహెచ్ఎంసి కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని జెండా ఆవిష్కరణ చేశారు అనంతరం ఆంజనేయ నగర్ వద్ద యూత్ కాంగ్రెస్ నాయకుడు మోయిజ్ బృందం ఏర్పాటుచేసిన 139 కేజీల భారీ కేకును కట్ చేశారు. పేదలకు దుప్పట్లను పంపిణీ చేశారు, అదేవిధంగా బండి రమేష్ కి గజమాలతో ఘనంగా సత్కరించారు, ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ ప్రజల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తుందని పేర్కొన్నారు ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజా పాలన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉండి ప్రభుత్వంఇచ్చే రాయితీల కోసం దరఖాస్తులు చేసుకునే విధంగా కృషి చేయాలని సూచించారు. కరక పెంటయ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మూసాపేట గుడ్ షెడ్ రోడ్డులో మాజీ సీఎల్పీ నేత స్వర్గీయ పి. జనార్ధన్ రెడ్డి వర్ధంతి వేడుకల్లో పాల్గొని పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం భరత్ నగర్ బి బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి ఏర్పాటుచేసిన పార్టీ ఆవిష్కరణ కార్యక్రమంలో బండి రమేష్, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హర్షవర్ధన్ రెడ్డి లు పాల్గొని పార్టీ జెండావిష్కరణ చేశారు. పి జె ఆర్ విగ్రహానికి పూల మాలవేసి నివాళులర్పించారు. బాలానగర్ కాంగ్రెస్ పార్టీ పుష్ప రెడ్డి ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని జెండా ఆవిష్కరించారు పి జె ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఆయన చేసిన సేవలను కొనియాడారు. మోతీ నగర్ డివిజన్లో పి జె ఆర్ అభిమాని కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ ఆవిర్భావ సభలో బండి రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు అనంతరం మాజీ కార్మిక మంత్రి ఖైరతాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే స్వర్గీయ పిజెఆర్ విగ్రహానికి పూల మాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సత్యం శ్రీరంగం,నేతి శ్యాంసుందర్, ఫెరి సతీష్ రెడ్డి, కుప్పిశెట్టి దినేష్, రాఘవేంద్ర,తూము వేణు, సాధు ప్రతాపరెడ్డి, సయ్యద్ బాబు, గొట్టిముక్కుల వెంకటేశ్వరరావు, పుష్ప రెడ్డి, గోపాల్ రెడ్డి, కుక్కల రమేష్, తూము సంతోష్, అశోక్, ప్రకాష్, సునీల్ యాదవ్, రాజపుత్, గంట శ్రీనివాస్, తూము మనోజ్, నజీర్, మధు గౌడ్, సత్యపాల్ రెడ్డి, యుగంధర్ రెడ్డి, రాజేష్, రమేష్, సూరత్ తివారి, రేణుక, కౌసల్య, శ్రీనివాస్ రెడ్డి, శేఖర్ గౌడ్, పలువురు నేతలు పాల్గొన్నారు...

## ప్రజాపాలన కేంద్రాలను దరఖాస్తుల స్వీకరణను పరిశీలించిన

**ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి...**



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

అభయ హస్తం ప్రజాపాలన భాగంగా కూకట్పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్(120) లోని శ్రీ శ్రీ నగర్,చరబండ రాజు కాలనీ కమ్యూనిటీ హాల్,రాజు కాలనీ కమ్యూనిటీ హాల్,ఫిరోజ్ గుడా కమ్యూనిటీ హాల్ లో దరఖాస్తుల స్వీకరణను పరిశీలించిన ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి,ఫతేనగర్ డివిజన్ కంటేస్టేడ్ కార్పొరేటర్ రాజు ముదిరాజ్,టీపీసీసీ ప్రోటోకాల్ సెక్రటరీ సూరజ్ తివారి, బాలానగర్ డివిజన్ అధ్యక్షుడు మధుగౌడ్,మేడ్చల్ మల్కాజ్గిరి ఫిషేర్మన్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల నరేందర్,డివిజన్ ఉపాధ్యక్షులు మాదరి శ్రీనివాస్, బాలరాజు, ఖాదర్, ముత్యాలు ముదిరాజ్,ముక్తర్, ఏఇ రషీద్ ,ఇతర ప్రభుత్వ సిబ్బంది పాల్గొన్నారు....

## సేవాదళ్ ఉత్సవాల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు




టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్

హైదరాబాద్ గాంధీభవన్లో జరుగుతున్న సేవాదళ్ 100 సంవత్సరాల ఉత్సవాల్లో పాల్గొనడానికి వెళ్లిన కామారెడ్డి సేవాదళ్ జిల్లా అధ్యక్షులు లింగ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు బయలు దేరారు. తెలంగాణ ప్రదేశ్ సేవాదళ్ ఏర్పడి నేటికీ 100 సంవత్సరాల కు చేరుకున్న సందర్భంగా గాంధీభవన్లో జరుగుతున్న సేవాదళ్ ఉత్సవాల్లో పాల్గొన్నారు. సేవాదళ్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు లింగ గౌడ్, ఎస్సీ విభాగం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు మద్దెల బాగయ్య, సేవాదల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సంగ్యా నాయక్, సదాశివనగర్ సేవాదళ్ మండల అధ్యక్షులు నౌసి నాయక్, రామారెడ్డి మండల అధ్యక్షులు బట్టు సత్యనారాయణ, గాంధారి సేవాదళ్ మండల అధ్యక్షులు సంగని బాబా, తాడువాయి మండల అధ్యక్షులు నరేందర్ రెడ్డి, లింగంపేట్ మండల అధ్యక్షులు పీర్ సింగ్, ఎల్లారెడ్డి మండల అధ్యక్షులు కమ్మరి భాస్కర్ , పాల్గొన్నారు.

TIMES OF VARTHA (30-12-23)fff_times of varha main (13-2).qxd 12/29/2023 5:35 AM Page 5



# ప్రభుత్వం చేపట్టే ప్రజా పాలనను అందరూ సద్వినియోగం చేసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**

టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి





ప్రజలకు చేరువగా పాలనను అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. ప్రతి గడపకు సంక్షేమ ఫలాలు అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర భుత్వం అభయ హస్తం క్రింద అర్హులైన నిజమైన లబ్ధిదారుల నుండి మహాలక్ష్మి, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, గృహ జ్యోతి, చేయూత పథకాలకు సంబంధించి దరఖాస్తులు స్వీకరిస్తున్నదని అన్నారు. గురువారం కామారెడ్డి మున్సిపాలిటీ దేవునిపల్లిలోని 12 వ వార్డు , సదాశివనగర్ మండలంలోని వడ్లూర్ ఎల్లారెడ్డి, సదాశివనగర్, గాంధారి రైతు వేదికల వద్ద ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమ తీరుతెన్నులను రాష్ట్ర పరిశిలకులు, విద్యా శాఖ సంయుక్త కార్యదర్శి హరిత, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మను చౌదరిలతో కలిసి పరిశీలించి అధికారులకు తగు సూచనలిచ్చారు. ఆయా గ్రామ సభలలో అవసరమైన దరఖాస్తు ఫారాలు అందుబాటులో ఉంచడం, షామియానా, మంచినీటి సౌకర్యం కల్పించడం, దరఖాస్తులు నింపడానికి ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ లు, దరఖాస్తుల స్వీకరణకు ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్లను పరిశీలించి వారు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు ఎంతో ఉత్సాహభరితంగా దరఖాస్తులు అందజేయుటకు గ్రామ సభలకు వస్తున్నారని, వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక హెల్ప్ డెస్క్ కౌంటర్ లు ఏర్పాటు చేసి దరఖాస్తు ఫారాలు నింపడంలో గ్రామ కార్యదర్శులు, వార్డు సిబ్బంది సహాయపడుతున్నారని అన్నారు. గురువారం డిసెంబర్ 28, 2023 నుండి జనవరి, 6, 2024 వరకు (8) పని దినాలలో రాష్ట్రంలోని ప్రతి గ్రామ పంచాయతీ, మునిసిపల్ వార్డుల్లో ఒకేసారి ఈ ప్రజా పాలన కార్యక్రమంలో దరఖాస్తులు స్వీకరించడం ద్వారా ప్రభుత్వం ఒక అంచనాకు వచ్చి నిర్ణీత కాలవ్యవధి లోగా సామాజిక భద్రతా కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు అమలు పరచనుందన్నారు. జిల్లాలోని 526 గ్రామా పంచాయతీలు, మూడు మునిసిపాలిటీలలోని 80 వార్డుల్లో ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. జిల్లాలో 2,93,635 కుటుంబాలున్నాయని, అన్ని పథకాలకు కుటుంభం నుండి ఒకే దరఖాస్తు ఇస్తే సరిపోతుందని ఆయన స్పష్టం చేశారు. దరఖాస్తు ఫారాలు ఉచితంగా అందజేస్తున్నామని, దరఖాస్తులో లబ్ది దారుడు పొందవలసిన పథకాలకు టిక్ మార్కు చేస్తూ రేషన్ కార్డు, ఆధార్ కార్డు జతపరచాలని సూచించారు. రేషన్ కార్డు లేని, కొత్తగా రేషన్ కార్డు కావలసిన వారు దరఖాస్తు ఫారం మొదటి పేజీలోని రేషన్ కార్డు నెంబరు దగ్గర లేదు, కొత్త రేషన్ కార్డు అవసరం అని పొందుపర్చాలని ప్రత్యేక ధరఖాస్తూ అవసరం లేదని అన్నారు. దరఖాస్తు ఇవ్వడానికి అభ్యర్థి రానవసరం లేదని, ఎవరైనా ఇవ్వవచ్చని స్పష్టం చేశారు. టీమ్ లీడర్ సూచనల మేరకు గ్రామ సభల వద్ద హెల్ప్ డెస్క్ లు అవసరం మేర పెంచాలని, ఒకవేళ ఏదేని కారణాల వల్ల గ్రామ సభ రోజు దరఖాస్తు చేయని వారు జనవరి 6 లోగా సంబంధిత గ్రామ పంచాయతీ కార్యాలయంలో దరఖాస్తు అందజేయవచ్చని, వారికి తప్పక రసీదు అందజేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ వైస్ ఛైర్ పర్సన్ ఇందు ప్రియ, మునిసిపల్ కమీషనర్ దేవేందర్, ఆర్డీఓ శ్రీనివాస్ రెడ్డి, ఎంపిడిఓ లక్ష్మి, తహశీల్ధార్ హిమబిందు, వార్డు సభ్యురాలు కాసర్ల గోదావరి, తదితరులు పాల్గొన్నారు.

# సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండల కేంద్రంలోని నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం సాదా సీదాగా కొనసాగింది.గురువారం ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ శ్రీనివాస్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహిం చారు.ప్రతి 3 నెలలకు ఒకసారి నిర్వహించే మండల సర్వసభ్య సమావేశంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు పూర్తి స్థాయిలో లేకపోవడంతో సమావేశం సాదా సీదాగా నిర్వహించడంతో అయింది అనిపించుకొన్నారు. సమావేశంలో ఒకరిద్దరు మండల మండల స్థాయి అధికారులతో చర్చించి సమావేశాన్ని కొనసాగించారు. ఎంపిటిసి షేక్ బాబా మాట్లాడుతూ.ఐకేపీ ద్వారా మహిళలకు తాహతుకు మించి అధిక రుణాలు ఇస్తున్నారని,తిరిగి చెల్లించకపోతే ఇంటికి తాళాలు వేస్తున్నారని ఇదిమంచి పద్దతి కాదని వారి తాహతును బట్టి రుణాలు ఇవ్వాలని ఐకేపీ ఏపిఎం సాయిలుకు సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమలులో భాగంగా ఏర్పాటు చేసిన ప్రజాపాలన దరఖాస్తు ఫారంలో రెండు లక్షల రైతు రుణమాఫీ లేదని దానిని కూడా పొందు పర్చాలని సమావేశాంలో తీర్మాణం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ గోపాలకృష్ణ, వైస్ ఎంపిపి ఇమ్రాన్ ఖాన్, సిడిపిఓ జానకమ్మ, సర్పంచ్ బట్టు హన్మాండ్లు,ఎంపిటిసిలు వెంకయ్యగారి రాంరెడ్డి, బాబాఖాన్, గుంజరి మనీషా రెడ్డి,వనజ నాగరాజ్, పద్మ ముత్తేన్న, సొసైటీ చైర్మన్ మిద్దె నరేందర్,వివిధ శాఖల అధికారులు,మండల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నేడు 121 ప్రదేశాలలో ప్రజాపాలన గ్రామ సభలు

**జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్**

టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం



ప్రజాపాలన రెండవ రోజు (29-12-2023) శుక్రవారం జిల్లాలో 21 మండలాలు, నాలుగు మున్సిపాలిటీల పరిధిలోని 121 ప్రదేశాలలో ప్రజాపాలన గ్రామ సభలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు.ఈ దిగువ తెలిపిన షెడ్యూల్ ప్రకారం మండల/గ్రామ/మున్సిపాలిటీలలో గ్రామ సభల నిర్వహణ జరుగుతుందన్నారు.ఉదయం షెడ్యూల్ లో 8 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు బోనకల్ మండలంలో సీతానగరం, గార్లపాడు, చింతకాని మండలం రైల్వేకాలనీ, నర్సింహాపురం, ఏన్కూరు మండలం జన్నారం ఎస్టీ కాలనీ, కల్లూరు మండలం ముగ్గువెంకటాపురం, లింగాల, తాళ్లురు, కామేపల్లి మండలం రుక్కితండా, బస్తీనగర్, ఖమ్మం రూరల్ మండలం ఆరెంపుల, గూడూరుపాడు, కొణిజర్ల మండలం లక్ష్మీపురం, చిన్నమునగాల, కూసుమంచి మండలం ధర్మతండా, అజ్మీరాంతండా, గైగోళ్లపల్లి, మధిర మండలం తొండలగోపవరం, జాలిముడి, మాటూరు మధిర మున్సిపాలిటీ 14 వ వార్డు, ముదిగొండ మండలం వల్లాపురం, సువర్ణాపురం, నేలకొండపల్లి మండలం కోమట్లగూడెం, బుద్దారం, కొత్తకొత్తూరు, పెనుబల్లి మండలం గౌరారం, కుప్పెనకుంట్ల మందాలపాడు, రఘునాథపాలెం మండలం మల్లేపల్లి, దొనబండ, పడమటి తండా, సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలో 12 వ డివిజన్, 3 వ డివిజన్, సత్తుపల్లి మండలం తాళ్లమడ, సింగరేణి మండలం గంగారాంతండా, చిన్నమండంపల్లి, రావోజితండా, తల్లాడ మండలం రంగంబంజర, కొత్తవెంకటగిరి, తిరుమలాయపాలెం మండలం మేకలతండా, అజ్మిరతండా, సోలీపురం, వేంసూరు మండలం జెవిల్‌పురం, ఎర్రగుంట, వైరా మండలం వల్లాపురం, లక్ష్మీపురం, వైరా మున్సిపాలిటీ 3 వ వార్డు, ఎర్రుపాలెం మండలం కాచవరం, రాజులదేవరప్పాడు,మధ్యాహ్నం షెడ్యూల్ లో 2.00 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు బోనకల్ మండలం రాపల్లె, పెద్దబీరవల్లి, చింతకాని మండలం బొప్పారం, అనంతరసాగర్, ఏన్కూరు మండలం భగవన్‌నాయక్‌తండా, మూలపోచారం, కల్లూరు మండలం నారాయణపురం, వైఎన్‌పురం, తాళ్లూరు, కామేపల్లి మందలం జాస్తిపల్లి, కెప్టెన్ బంజర, ఖమ్మం రూరల్ మండలం చింతపల్లి, కస్నాతండా, కొణిజర్ల మండలం మేకలతండా, పెద్దమునగాల, కూసుమంచి మండలం కేశవాపురం, రాజుపేట బజార్, చౌటపల్లి, మధిర మండలం రొంపిమల్ల, దేశినేనిపాలెం, ఖాజీపురం, మధిర మున్సిపాలిటీ 16 వ వార్డు, ముదిగొండ మండలం పమ్మి, న్యూలక్ష్మీపురం, నేలకొండపల్లి మండలం అమ్మగూడెం, కట్టుకాచారం, పెనుబల్లి మండలం యాదాలబంజర, పాతకుప్పెనకుంట్ల, ˋచౌదవరం (కె.డబ్ల్యూ), రఘునాథపాలెం మండలం జికెబంజర, కొర్లబోడుతండా, దారేడు, సత్తుపల్లి మున్సిపాలిటీ 14 వార్డు, 4 వ వార్డు, సత్తుపల్లి మండలం రేగళ్లపాడు, సింగరేణి మండలం గేటుకారేపల్లి, సీతారాంపురం, సూర్యాతండా, తల్లాడ మండలం మల్లూరుతండా,బాలపేట, తిరుమ లాయపాలెం మండలం చంద్రుతండా, తిప్పారెడ్డిగూడెం, రాజారం,వేంసూరు మండలం కేజిమల్లేల, శంబుని గూడెం,వైరా మండలం ఖానాపురం, ముసల మడుగు, వైరా మున్సిపాలిటీ 4 వ వార్డు, ఎర్రుపాలెం మండలం బంజర, ములుగు మాడు, ఖమ్మం నగరాపాలక సంస్థ పరిధిలో ఉదయం 3 వ డివిజన్ బల్లెపల్లి ఎస్సీ కాలనీ, బల్లేపల్లి బీసి కాలనీ,7 వ డివిజన్ టేకులపల్లి టుబిహెచ్‌కె, ఓల్డ్‌ఖానాపురం, టేకులపల్లి, శ్రీలక్ష్మీనగర్, 8వ డివిజన్ బాలపేట, టుబిహెచ్‌కె, వైఎస్‌ఆర్‌కాలనీ, గోపాలపురం, ఎల్‌బినగర్, 1 వ డివిజన్ కైకొండాయిగూడెం, టిఎన్‌జిఓస్ కాలనీ, మధ్యాహ్నం 3 వ డివిజన్ బల్లెపల్లి ఎస్సీ కాలనీ, బల్లేపల్లి బీసి కాలనీ, 7 వ డివిజన్ టేకులపల్లి టుబిహెచ్‌కె, ఓల్డ్‌ఖానాపురం, టేకులపల్లి, శ్రీ లక్ష్మీ నగర్, 8వ డివిజన్ బాలపేట, టుబిహెచ్‌కె, వైఎస్‌ఆర్‌కాలనీ, గోపాలపురం, ఎల్‌బినగర్, 1 వ డివిజన్ కైకొండాయిగూడెం ప్రాంతాలలో గ్రామ సభలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.

# బహుజన టీచర్స్ అసోసియేషన్ (బి.టి.ఏ.)బాన్సువాడ డివిజన్ కన్వీనర్‌గా పి.సాయిలు

టైమ్స్ ఆఫ్ వార్త ౨ బాన్సువాడ:



బాన్సువాడ డివిజన్ బహుజన టీచర్స్ అసోసియేషన్ ( బి.టి. ఏ)కన్వీనర్ గా పి.సాయిలు ఏకగ్రీవంగా గురువారం ఎన్నిక య్యారు, సాయిలు ప్రస్తుతం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నిజాంసాగర్ మండలం మహమ్మద్ నగర్ లో విధులు నిర్వర్తిస్తున్నాడు. తన ఎంపికకు కృషి చేసిన బహుజన టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి జంగం శ్రీశైలం, జిల్లా అధ్యక్షులు బి.రాజ్ కుమార్,జనరల్ సెక్రటరీ తిరుపతి లకు కృతజ్ఞతలు తెలిపారు. సంఘ నియమాలకు కట్టుబడి సంఘం అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తారని వారు తెలిపారు.

# బహుజన టీచర్స్ అసోసియేషన్ డివిజన్ కన్వీనర్ గా పి.సాయిలు

టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి



కామారెడ్డి జిల్లాలోని బాన్సువాడ డివిజన్ బహుజన టీచర్స్ అసోసియేషన్ (బి టి ఏ) కన్వీనర్ గా పి. సాయిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సాయిలు ప్రస్తుతం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నిజాంసాగర్ మండలం మహమ్మద్ నగర్ లో విధులు నిర్వహిస్తున్నారు. తన ఎంపికకు కృషి చేసిన బహుజన టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి జంగం శ్రీశైలం, జిల్లా అధ్యక్షులు బి.రాజ్ కుమార్, ప్రధాన కార్యదర్శి తిరుపతి లకు కృతజ్ఞతలు తెలిపారు. సంఘ నియమాలకు కట్టుబడి, సంఘం యొక్క అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తారని వారు తెలిపారు.

# అయ్యప్ప స్వాముల మహా మండల పూజ విజయవంతం పట్ల గురుస్వాముల హర్షం



టైమ్స్ ఆఫ్ వార్త ౨ బాన్సువాడ:

బాన్సువాడ అయ్యప్ప మండల పూజ అందరి సహకారంతో ఘనంగా జరిగింది. సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూ,వారికి అయ్యప్ప ఆశీర్వాదాలు ఉండాలని మనస్ఫూర్తిగా కోరు కుంటున్నా ను.చలిని లెక్కచేయకుండా మండల పూజకు వచ్చిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా బాన్సువాడ అయ్యప్ప సేవా సమితి పక్షాన ధన్యవాదాలు,కృతజ్ఞతలు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. భక్తి కార్యక్రమాలను విస్తృతంగా ప్రచారం చేస్తున్న పత్రికా విలే కరులకు, అద్బు తమైన ప్రవచనంతో బాన్సువాడ భక్తులను ఓలా లాడించిన భారతీయం సత్య వాణి అమ్మ గారికి,పవిత్రమైన స్థలమైనటు వంటి కేదార్నాథ్ ఆలయంలో ప్రధాన పూజారిగా ఉన్న శివలింగ స్వామీజీ రావడం, కేదార్నాథ్ చిత్ర పటాన్ని ఆలయ అధ్యక్షునిగా, సేవకుడిగా భావించి ప్రసాద రూప కంగా ఇవ్వడం, వారి చేతుల మీదుగా సన్మానం జరగడం అదృష్టంగా భావిస్తూ, ఇది బాన్సువాడ ప్రజలందరికీ దక్కిన గౌరవంగా ఆనంద పడు తున్నాంఅని పేర్కొన్నారు. అలాగే గుడ్ మెట్ మహాదేవ్ హిందూత్వం గురించి గంటాపదంగా చెప్పడం ఎంతో గర్వకారణం ఉందని పేర్కొన్నారు.

# పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

పెండింగ్ లో ఉన్న సంక్షేమ హాస్టల్లో మిస్ కాస్మోటిక్ చార్జీల బిల్లులను విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేసింది. భారత విద్యార్థి ఫెడరేషన్ నిజామాబాద్ నగర్ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా జిల్లా కేంద్రంలోని స్థానిక ఖిల్లా చౌరస్తా లో పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్, ప్రభుత్వ హాస్టల్లో మెస్, కాస్మోటిక్ చార్జీలను విడుదల చేయాలని ఫ్ల కార్డులతో నిరసన కార్యక్రమం పట్టారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి పోషమైన మహేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యారంగం సమస్యలతో సతమతమవుతున్నదని, ప్రధానంగా సంక్షేమ వసతిగృహలు, గురుకుల, కెజిబివి, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. గత రాష్ట్ర ప్రభుత్వం మెస్ ఛార్జీలు పెంచామని ప్రకటించినా అవి అమలు కావడం లేదని, గత సంవత్సర కాలం నుంచి హస్టల్స్ మెస్ బిల్లులు కూడా పెండింగ్ ఉన్నాయని, హస్టల్స్ విద్యార్థులకు కాస్మోటిక్ ఛార్జీలు ఉ సేలేదన్నారు. అందుకే విద్యారంగ సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా ఈ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేయాలని రాష్ట్ర వ్యాప్త నిరవస కార్యక్రమాలు క్రింద పేర్కొన్న డిమాండ్స్ పై వెల్లడించారని అన్నారు. ఇందులో భాగంగా పెండింగ్ లో ఉన్న 7,792 కోట్ల స్కాలర్ షిప్స్, ఫీజు రీయంబర్స్ మెంట్స్ విడుదల చేయాలని, ప్రభుత్వం ప్రకటించి పెంచిన మెస్ ఛార్జీలు తక్షణమే అమలు చేయాలని, పెరిగిన ధరలకనుగుణంగా మెస్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచి ఇవ్వాలని, రాష్ట్రంలో అద్దె భవనాల్లో నడుస్తున్న గురుకులాలు, కెజిబివి, సంక్షేమ వసతిగృహాలకు స్వంత భవనాలు నిర్మించాలని, గత సంవత్సర కాలంగా పెండింగ్ ఉన్న హస్టల్స్ మెస్ బిల్లులు, కాస్మోటిక్ బిల్లులు విడుదల చేయాలని, దుప్పట్లు, యూనిఫామ్స్, ట్రంక్ పెట్టెలు, ప్లేట్లు, గ్లాసులు అందించాలని, రీపేర్లలో ఉన్న బాత్రూమ్, మరుగుదొడ్లు, కరెంటు మరమ్మతులు తక్షణమే పూర్తి చేయాలని, మహాలక్ష్మీ పథకంలో భాగంగా విద్యార్థులందరికి ఉచిత బస్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు విశాల్ నగర నాయకులు కైఫ్ , రషీద్, వీర్, పవన్, జూనియర్ కళాశాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి



టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను అర్హులైన నిరుపేదలందరికీ చేరు వయ్యేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వి నియోగం చేసుకోవాలని హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి డివిజన్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్యారంటీల అమలు చేసే కార్యక్రమంలో భాగంగా అర్హులైన ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించేందుకు ప్రజా పాలన పేరుతో కార్య క్రమాన్ని గురువారం ప్రారంభించింది. ఈ సందర్భంగా హయత్ నగర్ లోని వార్డు కార్యా లయంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన కార్యక్రమాన్ని కళ్లెం నవజీవన్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా కళ్లెం మాట్లాడుతూ డివిజన్ ప్రజలందరూ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ప్రభుత్వ పథకాలకు సంబంధించి దరఖాస్తు కేంద్రాల వద్దకు వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలవ కుండా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రజా పాలన కేంద్రాల వద్ద సరిపడ దరఖాస్తు ఫారాలు లేకపోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని మరిన్ని దరఖాస్తు ఫారాలుఅప్లికేషన్ అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని పి ఓ బలరాం కు సూచించారు.హయత్ నగర్ లో మొత్తం నాలుగు దరఖాస్తు సెంటర్లో ఏర్పాటు చేయడం జరిగిందని ప్రతి ఒక్కరు వారి సమీప కేంద్రాల వద్ద దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.హయత్ నగర్ వార్డ్ కార్యాలయం,కమల నగర్ కమ్యూనిటీ హాల్,రాఘవేంద్ర కాలనీ కమ్యూనిటీ హాల్, డిఫెన్స్ కాలనీ కమ్యూనిటీ హాల్ కేంద్రాల్లో దరఖాస్తులు స్వీకరించడం జరుగు తుందన్నారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు బలరాం, బిజెపి నాయకులు బండారి భాస్కర్,పాండాల శ్రీధర్ గౌడ్,కాంగ్రెస్ నాయకులు గజ్జి శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన దరఖాస్తులు స్వీకరణ




టైమ్స్ ఆఫ్ వార్త రాజంపేట

మండల కేంద్రంలోని స్థానిక గ్రామ పంచాయతీ రాజంపేట వద్ద రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అయిదు గ్యారంటీ పథకాల యొక్క దరఖాస్తులను గురువారం స్వీకరించారు. ఈ సందర్భంగా గ్రామంలో 150 దరఖాస్తులు స్వీకరించినట్లు ఎంపిడిఓ బాలకిషన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ, పంచాయతీ కార్యదర్శి అశోక్, అంగన్వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు, మండల అధికారులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (30-12-23)fff_times of varha main (13-2).qxd 12/29/2023 5:35 AM Page 6



# ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం



టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ 139వ అవిర్భవ దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ భవన్ వద్ద జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి అధ్యక్షతన పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పిసిసి ఉపాధ్యక్షుడు తహీర్ బిన్ హందన్, పిసిసి ప్రధాన కార్యదర్శి గాడుగు గంగాధర్, మాజీ ఎమ్మెల్సీలు ఆకుల లలిత, అరికెల నర్సారెడ్డి పాల్గొన్నారు. వారితో పాటు రత్నాకర్, వేణు రాజ్, యాదగిరి, రాజ నరేందర్ గౌడ్, విపుల్ గౌడ్, చంద్ర కళా, ఉష, రేవతి, ఈసా, కేశ మహేష్, ప్రిథం, పంచారెడ్డి చరణ్, సుమన్, మలైకా బేగం తదితరులు పాల్గొన్నారు.

# బహుజన లెఫ్ట్ పార్టీ బిఎల్పిలో చేరిన 36 కుటుంబాలు



టైమ్స్ ఆఫ్ వార్త నిజామాబాద్ సిటీ

బహుజన లెఫ్ట్ పార్టీ - బిఎల్పి లో 36 కుటుంబాలు చేరారు.ఎడపల్లి మండలం జాన్కంపేట్ గ్రామానికి చెందిన 36 కుటుంబాలను నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని సుభాష్ నగర్ బహుజన లెఫ్ట్ పార్టీ - బిఎల్పీ జిల్లా కార్యాలయంలో వారిని పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.బహుజన లెఫ్ట్ పార్టీ - బిఎల్ పి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దండి వెంకట్ మాట్లాడుతూ తెలంగాణ సమాజంలో 93% బహుజన ప్రజలకు రాజ్యాధికారం దక్కినప్పుడే సకల జనుల సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బహుజన లెఫ్ట్ మహిళా సంఘం రాష్ట్ర కన్వీనర్ సబ్బని లత, జిల్లా ప్రధాన కార్యదర్శి దండు జ్యోతి, బిఎల్పి నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గ నాయకులు టి. రాజు, సహదేవ్, జాన్కంపేట్ గ్రామానికి చెందిన నాయకులు బాల్ రాజ్, మిగిలిన 36 కుటుంబాలకు చెందిన వారు పాల్గొన్నారు.

# బాధితులకు రూరల్ నియోజకవర్గ యూత్ విభాగం ఆర్థిక సాయం



టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

కంటి సమస్యతో బాధపడుతున్న ఓ పేద అమ్మాయికి నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ యువజన విభాగం ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేశారు. కంటి కంటి సమస్యతో బాధపడుతున్న డిచ్పల్లి మండల్ సుధపల్లి గ్రామానికి చెందిన షేక్ రజియా అనే అమ్మాయి అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని ఆమెకు లెన్స్ ప్రాబ్లం వల్ల బాధపడుతుందని కుటుంబ సభ్యులు నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి దృష్టికి తెచ్చారు. ఎమ్మెల్యే డాక్టర్ తో మాట్లాడుతూ వెంటనే హైదరాబాదు నిమ్స్ హాస్పిటల్ కు వెళ్లి చికిత్స చేయించుకోవాలని కుటుంబీకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ రూరల్ యువజన విభాగం తరపున ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో రూరల్ యువజన విభాగం అధ్యక్షులు ఉమ్మజి నరేష్, జక్రన్ పల్లి మండల యువజన విభాగం అధ్యక్షుడు సొప్పారీ వినోద్, నాయకులు పాల్గొన్నారు.

# చాకచక్యంతో ప్రమాదం తప్పించిన ఆర్టీసీ డ్రైవర్

**- ఊపిరి పీల్చుకున్న ప్రయాణికులు**



టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి

కామారెడ్డి జిల్లా కేంద్రం నుండి కరీంనగర్ వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సు ఉగ్రవాయి దగ్గర అతి వేగంతో వస్తున్న లారీ బస్సును ఢీకొట్టబోయింది.ఆర్టిసి బస్సు డ్రైవర్ యాదగిరి చాక చక్యంగా బస్సు ప్రమాదం నుండి తప్పించారు.ఆర్టిసి బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణికులను వివరణ కొరగా ఆ క్షణాన అతనికి ఉన్న నైపుణ్యంతో చాకచక్యంగా మమ్మల్ని కాపాడారని,బస్సు డ్రైవర్ యాద గిరి కి రుణ పడి ఉంటామని ప్రయాణికులు తెలిపారు. ఆర్టీసీ సిబ్బంది హఠాత్తుగా సంఘటన స్థలానికి చేరుకుని సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఆర్టీసీ డ్రైవర్ యాదగిరి ధైర్య సాహసాలకు ఆర్టీసీ డిఎం,డి ఐ,సిఐ వారు అందరూ కూడా ఆర్టీసీ డ్రైవర్ యాదగిరిని అభినందించారు.

# జాతీయ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సమావేశాలను విజయవంతం చేయాలి

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:




ఆల్ ఇండియా స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కలకత్తాలో జరుగుతున్న జాతీయస్థాయి సమావేశములకు ర్యాలీలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శ్రీమారం జగదీశ్వర్ ఆధ్వర్యంలో 33 జిల్లాల అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొన్నారు. వరంగల్ జిల్లా అధ్యక్షులు గజ్జల రామ్ కిషన్, కార్యదర్శి వేణుగోపాల్, రాష్ట్ర కార్యదర్శి వేముల వెంకటేశ్వర్లు, జిల్లా కోశాధికారి పాలకుర్తి సదానందం జిల్లా ఉపాధ్యక్షులు గద్దల రాజు, తెలంగాణ రాష్ట్రం నుంచి అన్ని జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు, రాష్ట్ర సంఘ సభ్యులు కలకత్తాలో జరిగే సమావేశంలో పాల్గొని, జాతీయ స్థాయిలో వున్న సమస్యలు సిపిఎస్ విధానం రద్దు, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల రెగ్యులరైజేషన్, ఉద్యోగుల ఇన్కమ్ టాక్స్ పరిధిని పెంపు, ప్రవేటైజటేషన్ ను రద్దు చేయాలని కోరుతూ ఈ సమావేశంలో తీర్మానం చేయడం జరిగింది. ఆల్ ఇండియా స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ చైర్మన్ సురేష్ లంభా, సెక్రటరీ జనరల్ శ్రీకుమార్ పాల్గొని రాబోవు రోజులలో ఏఐఎస్ జీఫ్ నిరసన కార్యక్రమాలు పెద్ద ఎత్తున తీసుకోవడం జరుగుతుందని, వాటిని విజయవంతం చెయ్యాలని అన్నారు. రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ మాట్లాడుతూ. జాతీయ స్థాయిలో జరిగే కార్యక్రమంలో, రాష్ట్రములో పాల్గొని వాటి దిశగా సమాఖ్య అడుగులు ఉండాలని అన్నారు. అన్ని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు తెలుసుకుని సమస్యలపై పోరాటానికి ఆల్ ఇండియా స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సన్నద్ధమవుతుంది అన్నారు. ఈ సమావేశంలో ఉమ్మడి వరంగల్ జిల్లా భూపాలపల్లి అధ్యక్ష కార్యదర్శులు బూరుగు రవి, దశరథ్, జనగామ జిల్లా అధ్యక్షులు కాజా షరీఫ్ కార్యదర్శి శ్రీనివాస్, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు వద్దేబోయిన శ్రీనివాస్, ములుగు అధ్యక్షులు జ్ఞానేశ్వర్, కార్యదర్శి రాజు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ముత్యాల సత్యనారాయణ గౌడ్, కస్తూరి వెంకటేశ్వర్లు, రాష్ట్ర కోశాధికారి రమినేని శ్రీనివాస్, నాయకులు హరి, శ్రీనాథ్, తదితరులు పాల్గొన్నారు.

# బాన్సువాడలో ప్రజాపాలన దరఖాస్తులు స్వీకరించిన


**మున్సిపల్ చైర్మన్ డాక్టర్ జంగం గంగాధర్, మున్సిపల్ అధికారులు...**



టైమ్స్ ఆఫ్ వార్త ు బాన్సువాడ:

బాన్సువాడ మున్సిపల్ కేంద్రంలో గురువారం ప్రజా పాలన 6 గ్యారంటీల అభయాసం ప్రజల నుంచి దరఖాస్తుల స్వీకరణ మహెూత్సవంలో బాన్సువాడ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ జంగం గంగాధర్ పాల్గొనగా, మున్సిపల్ అధికారులు దరఖాస్తుల స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలకు ప్రతి ఒక్కరు దరఖాస్తులు చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమేష్ కుమార్ తో పాటు, వార్డు అధికారులు,స్థానిక నాయకులు ఉప్పరి లింగం,లబ్ధిదారులు, ప్రజలు,తదితరులు, పాల్గొన్నారు.

# బాన్సువాడలో ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ షురూ



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ మున్సిపాలిటీ కేంద్రంతో పాటు డివిజనల్ పరిధిలోని అన్ని మండల కేంద్రాలలో, గ్రామాలలో, గురువారం నుండి ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ షురూ అయినట్లు సంబంధిత అధికారులు పేర్కొన్నారు. ఐదు పథకాల కోసం ఒకే దరఖాస్తులను ప్రభుత్వం ఖరారు చేసింది. మహాలక్ష్మి, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇల్లు, చేయూత పథకాల కోసం అందులోని వివరాలు సమర్పించాల్సి ఉంటుంది.ఇంటి యజమాని పేరు, పుట్టిన తేదీ, సామాజిక వర్గం, ఆధార్, రేషన్ కార్డ్, మొబైల్ నెంబర్, వృత్తి, చిరునామా, కుటుంబ సభ్యులందరి వివరాలు వంటి 10 అంశాలను పూజించాలి. ఆ తర్వాత అభయ హస్తం గ్యారంటీ పథకాల్లో దీనికి దరఖాస్తు చేస్తున్నారో వాటికి టిక్కెట్ చేయాలని దరఖాస్తులో పేర్కొన్నారు. గురువారం నుండి డిసెంబర్ 6 వరకు దరఖాస్తుల స్వీకరిస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. మండలాలు, గ్రామాలు, వార్డుల వారిగా ప్రత్యేక అధికారులు నియమించినట్లు వారు పేర్కొన్నారు. దరఖాస్తులు పూర్తిచేసి అధికారులకు అప్పగించి రసీదు స్వీకరించాలని వారు పేర్కొన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

టైమ్స్ ఆఫ్ వార్త - నాగారం



ప్రజా సంక్షేమ మే ప్రభుత్వ ధ్యేయమని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ అన్నారు. గురువారం నాగారం మండల పరిధిలోని లక్ష్మాపురం గ్రామంలో ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆర్గారంటీల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఆరోగ్యశ్రీని 10 లక్షల పెంచుతూ రెండు గ్యారెంటీల్ని అమలు చేసి చరిత్ర సృష్టించిందన్నారు. రైతు భరోసా చేయూత గృహ జ్యోతి లాంటి పథకాలను పేదలకు ఎంతో ఉపయోగపడతాయన్నారు. చివరి నిరుపేద వరకు సంక్షేమ పథకాలు అందినప్పుడే నిజమైన ప్రజాపాలన అమలైనట్లు అని అన్నారు. గుండెపూరి నుండి కాశి తండా వరకు రోడ్డును పనులను వీలైనంత త్వరగా మొదలు పెట్టాలని పంచాయతీరాజ్ ఈ ఈ నీ ఆదేశించారు. గ్రామంలో మంచి నీటి సమస్య ఉందని గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా త్వరగా సమస్యను పరిష్కారం చేసి గ్రామస్తులకు మంచినీరు అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రజా పాలన కార్యక్రమం తుంగతుర్తి నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ పిడి కిరణ్ కుమార్, పిఆర్ఈ ఈ వెంకటేశ్వర్లు , పిఆర్డిఈ కొండయ్య ఎంపీడీవో శోభారాణి , డిటి షాహినా బేగం, ట్రాన్స్ కో మహేంద్ర , ఏఈఓ సాయిరాజ్ , ఎంపీపీ కూరం మణి వెంకన్న, సర్పంచ్ సుధాకర్ , ఎంపిటిసి మంజుల , చెవిటి వెంకన్న , తోడుసు లింగయ్య, అనురాధ , బుచ్చిబాబు, నరసింహారెడ్డి, సోమయ్య, వీరయ్య, అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ హెచ్ ఆర్ సి హనుమకొండ జిల్లా అధ్యక్షులుగా సునిల్ కుమార్

**నియామక పత్రాన్ని అందజేసిన రాష్ట్ర అధ్యక్షులు బద్దిపడిగ శ్రీనివాస్ రెడ్డి**

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:



హనుమకొండ జిల్లా, జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా అధ్యక్షులుగా చంద్రగిరి సునిల్ కుమార్ను, నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు బద్దిపడిగ శ్రీనివాస్ రెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ హెచ్ఆర్ సి సంస్థ అవినీతి అక్రమాలపై రాజీలేని పోరాటం,లీగల్ ప్రొసీజర్ తో మానవ హక్కుల ఉల్లం ఘనను నిరోధించడానికి నిస్వార్థంగా పని చేస్తుందన్నారు.అనంతరం నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు సునిల్ కుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ పదవి ఇచ్చిన రాష్ట్ర అధ్యక్షులు బద్దిపడిగ శ్రీనివాస్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.ఎన్ హెచ్ఆర్ సి సంస్థలో సభ్యునిగా పేద ప్రజల పక్షాన ముందుండి,రాష్ట్ర అధ్యక్షునికి ఎల్లవేళలా సహకరిస్తూ, సంస్థ నియమ నిబంధనలకు లోబడి పని చేస్తామన్నారు. త్వరలోనే హనుమకొండ జిల్లాలో మండల కమిటీలు పూర్తి చేసి జిల్లా అంతటా పేద ప్రజల కష్టాలకు సహాయం చేసే విధంగా కృషి చేస్తానని అన్నారు.

# ఆత్మవిశ్వాసం తోనే విజయాలు చేరువవుతాయి



టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

జీవితంలో ప్రతి వ్యక్తికి ఆత్మవిశ్వాసం ముఖ్యమని, ఆత్మవిశ్వాసమే మనిషిని ముందుకు నడిపిస్తుందని సిద్ధార్థ కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపల్ డాక్టర్ షేక్ మీరావలి అన్నారు. గురువారం హయత్ నగర్ లోని శ్రీ చైతన్య విద్యా సంస్థ ఖల్సా బ్రాంచ్ లో స్పోర్ట్స్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన షేక్ మీరావలి మాట్లాడుతూ మనిషికి కాళ్లు చేతులు ఎంత బలంగా ఉన్నా వాటిని కదిలించగలిగే ఆత్మ శక్తి గొప్పదన్నారు.విద్యార్థులు ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుకొని ఏ క్రీడలోనైనా రాణించవచ్చునన్నారు. అనంతరం శ్రీ చైతన్య విద్యా సంస్థల ఏజీఎం సతీష్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి చదువుతో పాటు క్రీడల్లో నైపుణ్యాన్ని పెంపొందించడం లో శ్రీ చైతన్య విద్యాసంస్థ ముందు వరుసలో ఉంటుందన్నారు. విద్యార్థి దశ నుండి చదువును ఆటలను సమభాగాలుగా స్వీకరించి విద్యార్థులు విజయం సాధించాలన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా విచ్చేసిన వారికి విద్యార్థులు స్వాగతం పలుకుతూ మార్చింగ్ చేయడం సభికులను ఆకర్షించడం కొస మెరుపు.ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ రవి, జితేందర్,ఆర్.ఐ వెంకట్ రెడ్డి, హయత్ నగర్ శ్రీ చైతన్య విద్యా సంస్థ ఖల్సా బ్రాంచ్ ప్రిన్సిపాల్ కిరణ్మయి, వైస్ ప్రిన్సిపాల్ శ్వేత,డీన్ మోహన్, ఇన్చార్జి ఉమాకాంత్,ఏవో శేఖర్, పిఈటి శ్రీకాంత్,మౌనిక,ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ మాటల ప్రభుత్వం కాదు, చేతల ప్రభుత్వం : జివిఆర్



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్ పల్లి నియోజకవర్గం అఖిల భారత్ కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కూకట్ పల్లి డివిజన్ అధ్యక్షుడు మేకల రమేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ పతకావిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు గొట్టిముక్కుల వెంకటేశ్వర్ రావు పాల్గొని పార్టీ జండా ఎగవేశారు. అనంతరం అయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ఇచ్చిన హామీలు తుంగలో తొక్కి రాష్టాన్ని అప్పుల పాలు చేశారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నేల లోనే ఇచ్చిన హామీలు నెరవేర్చే దిశగా కార్యాచరణ మొదలుపెట్టిందని, త్వరలోనే అర్హులకు అందేలా ప్రభుత్వం అన్ని చెర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడెపు నాగరాజు, జ్యోతి, సుదర్శన్, కావేటి నాగార్జున, మద్ద అనిల్ కిషోర్, తల్లారి భాను, నరేందర్, మేఘు, బొట్టు రాజు, కొండల్, బొట్టు సూరి, శివ, కాంగ్రెస్ అభిమానులు పాల్గొన్నారు....

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం, 29-12-2023


## అప్పులు ఎక్కువై చెట్టుకు ఊరి వేసుకున్న రైతు



టైమ్స్ ఆఫ్ వార్త నిజాంపేట్ మెదక్

మెదక్ జిల్లా నిజాంపేట్ మండలలో తిప్పునాగుల్లా గ్రామంలో గ్రామానికి చెందిన మల్లయ్య అనే రైతు తన వ్యసాయం పొలం వద్ద చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. అప్పులు ఎక్కువ అవ్వడంతో పంట దిగుబడి రాక కొంతకాలంగా మనస్థాపంతో బుధవారం రాత్రి ఇంట్లో నుండి వెళ్లి, గురువారం చెట్టుకు ఊరి ఊసుకున్నడని భార్య పోలీస్ లకు పిర్యాదు చేయడం తో కేసు నమోదు చేసారు.

## తొలిరోజు ప్రజా పాలనకు 25 వేల దరకాస్థులు

### జిల్లా కలక్టర్ గౌతమ్



టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం

చిన్న గ్రామాల్లో వేర్పాటు చేయడం వలన తొలిరోజు ప్రజా పాలనకు 25 వేల దరకాస్థులు వచ్చినట్లు జిల్లా కలక్టర్ గౌతమ్ తెలిపారు. సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడారు. ఈ ప్రజా పాలనలో ఆధార్, రేషన్ కార్డులు ఉన్నది ఉన్నట్లు దరకాస్థు చేస్తే సరి పోతుంధాన్నారు. కుల, ఆధాయ దృవీకరణ పత్రాలు అవసరం లేదని స్పష్టం చేశారు. ప్రతి దరకాస్థుకు ఒక యూనిక్ ఐడి ఇవ్వడం జరుగుతుందన్నారు. అ రషీదుతో ఆధార్ ద్వారా సెట్టేటసు తెలుసు కోవచ్చాన్నారు. గ్యాస్ కు ఈకెవైసి అవసరం లేదన్నారు. 6 గ్యారాంటీలను నిశపాక్షికంగా అమలు చేశేందుకు ప్రభుత్వం కృతనిచ్చయంతో ఉంధాన్నారు. రైతు భరోసా కు ప్రతి రైతు దరకాస్థు చేసూకోవలన్నారు. చివరలో పెద్ద గ్రామాల్లో నిర్వహించడం జరుగుతుందన్నారు. సభలు అయ్యాక కూడ 5 రోజుల పాటు ఆదికారి అందుబాటులో ఉంటారని వారికి దరకాస్థులు ఇవ్వ వచ్చన్నారు.

## ఇల్లందలో ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావదినోత్సవ వేడుకలు



టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:

వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలో కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు.వర్ధన్నపేట మండల అధ్యక్షులు ఎద్దు సత్య నారాయణ అధ్యక్షతన ఇల్లంద గ్రామ పార్టీ అధ్యక్షులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పార్టీ శ్రేణులతో కలిసి జండా ఆవిష్కరణ చేసి ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని,కాంగ్రెస్ పార్టీ పాలన ప్రజాపాలన అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు మల్లెపాక సమ్మయ్య, సీనియర్ నాయకులు మైదం బుచ్చిమల్లు, జోగుల పరశురాములు, ఎద్దు రాజు,జిల్లా ఓబిసి ప్రధాన కార్యదర్శి పుల్ల సుధాకర్ గౌడ్, పోశాల లక్ష్మీనారాయణ, పొశాల శ్యాం ప్రసాద్, నాంపల్లి శ్రీను, మల్లెపాక రవి, లెల్లెల యాకనాదం,సట్ల రాజేష్,నాయకులు,కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## 'సం' గీతం లో కలకోట సన్నీ



టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

కాదేది సంగీతానికి అనర్హము అంటూ మృదంగము, డోలక్, డప్పు,క్యాషియో లాంటి సంగీత పరికరాలతో సహవాసం చేస్తూ మరో ఏకలవ్వునిలా సంగీతము సాగరంలో అపార ప్రతిభను కనుపరుస్తున్నాడు యంగల ఆశిక్ అజయ్ కుమార్ (అలియాస్ సన్నీ),బోనకల్ మండలంలోని కలకోట గ్రామానికి చెందిన యంగల సన్నీ చిన్ననాటినుండే సంగీతం పట్ల మక్కువ చూపుతూ సరిగమల జడివానలో శృతులు పలికించే సంగీత ఝురి, వంపు సొంపుల నాదాల అల్లికల మీద మృదంగ వాయిద్య విన్యాసమే కాదు ఖంఠ స్వరముతో క్రైస్తవ పాటలు పాడుతూ గమకాలను అవలీలగా అధిరోహిస్తూ శబ్ద తరంగాలను సునాయాసముగా పరికరముల మీద వాయిస్తూ అందరి దృష్టిని ఆకర్షస్తున్నాడు,ఆధ్యాత్మిక మీటింగులే కాదు, రాజకీయ సభల్లో తన ప్రతిభను కనబరుస్తూ,కళాకారుల బృందాలతో సహితం చిర్ర చిటికెన వ్రేలున పూని నాద విన్యాసంలో మునిగి చిందులేస్తుంది,అంతేకాదు సినీ ఇండస్ట్రీ లో కూడా షో లలో పాల్గొంటూ అసిస్టెంట్ కెమెరా మ్యాన్ గా పనిచేస్తున్నాడు. అతని ప్రతిభను గుర్తించి తల్లి దండ్రులు చిన్న నాటినుండి ప్రోత్సాహిస్తున్నారు, తమ్ముడు కౌశిక్ విజయ్ కుమార్ సహితం సంగీత పరికరాలను ప్లే చేయటం కొసమెరుపు , పాస్టర్ దినకరణ్ మ్యూజిక్ ని ప్రేరణగా తీసుకొని ముందుకు వెళుతున్నారు ఇతను కలకోట గ్రామ సర్పంచ్ యంగల దయామణి అమరయ్య ల జ్యేష్ఠ కుమారుడు,తల్లీ తండ్రి ఉన్నత విద్యావంతులు కావటం విదితమే,వర్ధమాన కళాకారుడు అయిన సన్నీ భవిష్యత్ లో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆశిద్దాం...

# అట్టహాసపు ఏర్పాట్ల నడుమ 'ప్రజా పాలన' కు శ్రీకారం

### పల్లెలు, వార్డులలో పకడ్బందీగా ప్రజాపాలన సభలు

### భాగస్వాములైన ప్రజాప్రతినిధులు, అధికారులు

### గ్రామగ్రామాన అనూహ్య స్పందన

### ఆరు గ్యారంటీల అమలుకై దరఖాస్తుల స్వీకరణ

### నిర్వహణ తీరును పర్యవేక్షించిన కలెక్టర్, జిల్లా నోడల్ అధికారి

### అర్హులందరికీ లబ్ది చేకూర్చడమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యేలు సుదర్శన్ రెడ్డి, భూపతి రెడ్డి





టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమాన్ని నిజామాబాద్ జిల్లాలో గురువారం అట్టహాసపు ఏర్పాట్ల నడుమ ప్రారంభించారు. నేటి నుంచి జనవరి 6 వరకు 8 పని దినాలలో కొనసాగనున్న ఈ కార్యక్రమం కోసం గ్రామ పంచాయతీలు, వార్డుల వారీగా షెడ్యూల్ ను ఖరారు చేశారు. ఇందులో భాగంగా మొదటి రోజైన గురువారం 112 గ్రామ పంచాయతీలు, నాలుగు మున్సిపాలిటీల పరిధిలోని 146 మున్సిపల్ వార్డులలో ప్రజా పాలన సభలు కొనసాగాయి. ప్రభుత్వ పాలనను ప్రజల ముంగిట్లోకి తెస్తూ, వారి సమస్యలను పరిష్కరించడం, అర్హులైన వారందరికీ దశల వారీగా, నిర్ణీత కాల వ్యవధిలో ఆరు గ్యారంటీల ద్వారా లబ్ది చేకూర్చడం, ప్రజలకు సామాజిక న్యాయం, ఆర్థిక సాధికారత చేకూర్చాలనే ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా జిల్లా యంత్రాంగం ప్రజాపాలన సభల కోసం విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేసింది. రద్దీ, తోపులాటలు ఆస్కారం లేకుండా మహిళలు, పురుషుల కోసం వేర్వేరుగా కౌంటర్లను ఏర్పాటు చేసి ఆరు గ్యారంటీల అమలు కోసం ప్రజల నుండి అధికార బృందాలు దరఖాస్తులు స్వీకరించాయి. స్వీకరించిన ప్రతి దరఖాస్తు వివరాలను ప్రత్యేకంగా రిజిస్టర్ లో నమోదు చేస్తూ, దరఖాస్తుదారులకు రశీదులు అందించారు. దరఖాస్తుల వివరాలను కంప్యూటరీకరణ చేసేందుకు వీలుగా టీమ్ లీడర్లు వాటిని భద్రపర్చారు. ఉదయం 8 గంటలకే ప్రజాపాలన సభలతో పల్లెలు, వార్డులలో సందడి మొదలయ్యింది. ఉదయం నుంచి మధ్యాహ్నం 12 వరకు, భోజన విరామం అనంతరం తిరిగి మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 6 గంటల వరకు రెండు సెషన్లలో సభలను నిర్వహించారు. ప్రతిచోటా ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి అధికారులకు దరఖాస్తులు అందించారు. ముందుగానే వారికి దరఖాస్తులను అందుబాటులో ఉంచుతూ, వాటిని ఎలా పూరించాలనే దానిపై అధికారులు సూచనలు చేస్తూ అంగన్వాడీలు, విద్యావంతులైన యువకులు, వలంటీర్ల ద్వారా పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందించారు. సభలు ప్రారంభమైన వెంటనే అధికారులు ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు భాగస్వాములై ఈ కార్యక్రమానికి వన్నెలద్దారు. ప్రజల సౌలభ్యం కోసం అవసరమైన సంఖ్యలో కౌంటర్లు అందుబాటులో ఉంచుతూ, అధికారులు పూర్తి పారదర్శకత, జవాబుదారీతనంతో వ్యవహరించేలా జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టడం సత్ఫలితాలు ఇచ్చింది.క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం పరిధిలోని మాధవనగర్, మోపాల్ మండలం తాడెం గ్రామాలలో నిర్వహించిన ప్రజాపాలన సభలను క్షేత్రస్థాయిలో సందర్శించి నిర్వహణ తీరుతెన్నులను పరిశీలించారు. దరఖాస్తుల స్వీకరణ, రసీదులు అందజేత, రిజిస్టర్ల నిర్వహణ, వివరాల నమోదు, ప్రజలకు అందుబాటులో ఉంచిన తాగు నీరు, షామియానాలు వంటి వసతులను పరిశీలించి అధికారులను పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఏ చిన్న ఇబ్బందులకు తావు లేకుండా పకడ్బందీగా సభలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. కాగా, ఉమ్మడి జిల్లా నోడల్ ఆఫీసర్ గా నియమితులైన ఐ.ఏ.ఎస్ అధికారిణి హరిత ఇందల్వాయి మండలం రంజిత్ నాయక్ తండా, డిచ్పల్లి మండలం వెస్లీనగర్ తండా, మాధవనగర్ తదితర ప్రాంతాల్లో ప్రజాపాలన కార్యక్రమాల నిర్వహణ తీరును పరిశీలించారు. అదనపు కలెక్టర్ చిత్రామిశ్రా, పి. యాదిరెడ్డి, నగర పాలక కమిషనర్ మకరంద్ సైతం విస్తృతంగా పర్యటిస్తూ ప్రజాపాలన సభలకు తోడ్పాటును అందించారు. ఆరు గ్యారంటీలలో భాగంగా మహాలక్ష్మి, రైతు భరోసా, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పథకాలకు సంబంధించి ప్రజలు పెద్ద సంఖ్యలో దరఖాస్తులను అందించారు.బాపునగర్ నుంచి ప్రజాపాలనకు శ్రీకారం చుట్టిన బోధన్ ఎమ్మెల్యే బోధన్ నియోజకవర్గం ఎడపల్లి మండలంలోని బాపునగర్ గ్రామంలో ప్రజా పాలన కార్యక్రమాన్ని స్థానిక శాసన సభ్యులు పి.సుదర్శన్ రెడ్డి అట్టహాసంగా ప్రారంభించారు. ఆరు గ్యారంటీల అమలు కోసం ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించి, వారికి రశీదులు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ప్రభుత్వ పాలనను ప్రజలకు చేరువ చేసి, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ది చేకూర్చడమే ప్రజా పాలన ధ్యేయమని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు. జనవరి 6వ తేదీ వరకు దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని, అర్హులైన వారందరు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రజలకు మేలు చేకూర్చాలనే ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా ప్రతిపక్షాలు నిర్మాణాత్మక సలహాలు, సూచనలు చేయాలని హితవు పలికారు. అనంతరం ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి బోధన్ పట్టణంలోని ఆయా వార్డులతో పాటు చిన్నమావందిలో జరిగిన ప్రజాపాలన కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే వెంట బోధన్ ఆర్డీఓ రాజాగౌడ్, బోధన్ మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్, జిల్లా వ్యవసాయ అధికారి వాజిద్ హుస్సేన్, ఎంపీడీఓ గోపాలకృష్ణ, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు ఉన్నారు.ఖనాపూర్ లో ప్రజా పాలనను ప్రారంభించిన రూరల్ ఎమ్మెల్యే నిజామాబాద్ గ్రామీణ నియోజకవర్గం పరిధిలోని ఖనాపూర్ లో ప్రజాపాలన గ్రామ సభను రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ ఆర్. భూపతి రెడ్డి ప్రారంభించారు. అర్హులైన ఏ ఒక్కరు కూడా తప్పిపోకుండా నిర్ణీత కాలవ్యవధిలో అందరికీ ఆయా పథకాల ద్వారా లబ్ది చేకూర్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, కార్పొరేటర్ కోర్వ లలితా గంగాధర్ తదితరులు పాల్గొన్నారు. సభలలో తెలంగాణ సాంస్కృతిక సమాఖ్య కళాకారులు తమ ఆటపాటలతో ప్రజాపాలన కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించారు.

# ప్రజా పాలనలో లబ్ధిదారులకు ఆరు గ్యారంటీలను అందిస్తాం





### ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రు నాయక్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త

అర్హులకు అన్ని పథకాల అమ లుకు ప్రభుత్వం ప్రజా పాలన తో శ్రీకారం. అభయ హస్తం 6 గ్యారంటీ లతో ప్రగతి పథం సకల జన హితం కానుందని, అర్హు లైన పేద వారికి ఆర్థిక చేయూత కు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని రాష్ట్ర ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసన సభ్యులు రామచంద్రు నాయక్ తెలిపారు గురువారం ఉదయం నియోజక వర్గం లోని నర్సింహుల పేట మండలంలోని పెద్ద నాగారం గ్రామంలో రాష్ట్ర ప్రభు త్వం ప్రతి ష్టాత్మకంగా చేపడుతున్న ప్రజా పాలన కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ముఖ్యమంత్రి సందేశాన్ని తెలియజేస్తూ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. మనది ప్రజా ప్రభుత్వమని, అసలైన అర్హులకు 6 గ్యారంటీలను ఖచ్చితంగా వర్తింప చేస్తామన్నారు. డిసెంబర్ 28 వ తేది నుండి 2024 జనవరి 6 వ తేదీ వరకు ప్రజాపాలనతో అభయ హస్తం గ్యారంటీలకు దరఖాస్తుల స్వీకరణ ప్రతి గ్రామంలో,వార్డుల్లో నిర్వహించ బడు తుందన్నారు. మహాలక్ష్మి, గృహ జ్యోతి,రైతు భరోసా, చేయూత, ఇందిరమ్మ ఇండ్లు,అభయ హస్తం లాంటి ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుకు ఒకటే దరఖాస్తులో అన్ని నింపాల్సి ఉ ఒటుందని, అవసరమగు జిరాక్స్ కాపీలను వెంట జత చేయాలని,అధికారులకు మధ్య దళా రులకు ఎవరికి ఒక్క రూపాయి కూడా ఇవ్వవద్దని, దర ఖాస్తును కూడా ప్రభుత్వమే అందిస్తుందని, ప్రభుత్వం మంజూరు చేసే సంక్షేమ పథకాలకు ఎవ్వరికీడబ్బులు ఇవ్వాల్సిన అవసరం లేదని,మిమ్మల్ని అడిగితే, ఇబ్బందులకు గురి చేస్తే నేరుగా ఫిర్యాదు చేయాలన్నారు. ప్రభుత్వం ఏర్పడిన 20 రోజులలోనే 2 పథకాలను విజయవంతంగా అమలు చేసుకుంటున్నామని, మిగతా పథకాలను 100 రోజుల్లో అమలు చేస్తామని పార్టీలకు అతీతంగా లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా చేపడతామన్నారు. ప్రభుత్వ పథకాలు దుర్వినియోగం కాకుండా అధికారులు బాధ్యతాయుతంగా తమ కర్తవ్యాలను నిర్వ ర్తించాలని కోరారు.లబ్ధిదారుల దరఖాస్తులను పూర్తిస్థాయిలో పరిశీలించాలని అర్హులైన పేద లకు 6 గ్యారంటీలను వర్తింప చేయాలని, పెండింగ్లో ఉన్న పనులను అన్నిటిని సకాలంలో పూర్తి చేస్తామన్నారు.6 గ్యారంటీల సంక్షేమ ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసు కోవాలని ఎమ్మెల్యే రామచంద్రనాయక్ తెలిపారు.అనంతరం కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు, చెక్కు లను అందజేసి, ప్రాంగణంలో ఏర్పాటు చేసిన దరఖాస్తుల స్వీకరణ స్టాల్స్ ను ఎమ్మెల్యే రిబ్బన కట్ చేసి ప్రారంభించి దరఖాస్తుదారుల నుండి ఫారాలను స్వయంగా స్వీకరించారు.ఈ కార్య క్రమంలో పంచాయతీ కార్యదర్శులు, అధికారులు ప్రజా ప్రతినిధులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

### కలకోట సొసైటీ చైర్మన్ కర్నాటి రామ కోటేశ్వరరావు



టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేసింద ప్రజా పాలన కార్యక్రమం ద్వారా మహాలక్ష్మి, ఇందిరమ్మ ఇల్లు, గృహ జ్యోతి, రైతు భరోసా, చేయూత వంటి పథకాలు మహిళలకు ఎక్కువ ఉపయోగం కనుక మహిళలు చురుకుగా ఈ కార్యక్రమంలో పాల్గొని దరఖాస్తులను అధికారులకు అందచేయగలరని బోనకల్ మండల కాంగ్రెస్ సీనియర్ నేత కర్నాటి రామ కోటేశ్వరరావు అన్నారు.గురువారం డిసెంబర్ 28 నుండి జనవరి 6వ తేదీ వరకు నిర్వహించే ప్రజా పాలన గ్రామసభలను ప్రజలు విజయవంతం చేయాలని బోనకల్ మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలుపరిచే దశలో ప్రజా పాలన గ్రామసభలను ఏర్పాటు చేసిందన్నారు.ఈ సభల ద్వారా ప్రజల గృహలక్ష్మి , ఇందిరమ్మ ఇల్లు ఇలా ఆరు పథకాలు దరఖాస్తులను గ్రామ సభల ద్వారా అధికారులకు అందజేయాలన్నారు. అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొని ప్రజాపాలన గ్రామసభలను విజయవంతం చేయాలని కోరారు.

## ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోండి

### కలెక్టర్ జితేష్ వి పాటిల్..



టైమ్స్ ఆఫ్ వార్త ౨ బాన్సువాడ:

తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ జితేష్ వి పటేల్ కోరారు. ప్రజలకు చేరువుగా పాలనను అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన శిబిరాన్ని గురువారం బాన్సువాడ మున్సిపల్ కేంద్రంలో పరిశీలించారు. ప్రతి సంక్షేమ పథకం అర్హులైన నిరుపేదలకు అందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని సూచించారు. అనంతరందరఖాస్తు ఫారం నింపుతున్న విధానాన్ని చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట బాన్సువాడ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ జంగం గంగాధర్, కమిషనర్ రమేష్ కుమార్, కౌన్సిలర్ దొనకంటి వెంకట్, స్థానిక వార్డ్, అధికారులు, ఆర్పీలు, తదితరులు, ఉన్నారు.

TIMES OF VARTHA (30-12-23)fff_times of varha main (13-2).qxd 12/29/2023 5:35 AM Page 8



# ప్రజా పాలన కార్యక్రమాన్ని పర్యవేక్షించిన జడ్పిటిసి మోదుగు సుధీర్ బాబు



గ్రామ సర్పంచ్ భాగం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో

## కొనసాగిన ప్రజా పాలన కార్యక్రమం

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

తెలంగాణ ముఖ్యమంత్రి యనమల రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశాలతో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఆరు గ్యారంటీ పథకాల అమలు కార్యక్రమంలో భాగంగా గురువారం నుండి రాష్ట్రవ్యాప్తంగా ప్రజా పాలన కార్యక్రమంలో దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుంది.మధిర నియోజకవర్గ బోనకల్ మండల గోవిందాపురం (ఏ) గ్రామంలో గ్రామ సర్పంచ్ భాగం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రజా పాలన కార్యక్రమం విజయవంతంగా కొనసాగింది.దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని బోనకల్ మండలం జడ్పిటిసి సుధీర్ బాబు, ఎంపీడీవో బయ్యారపు అశోక్,మధిర సిఐ వసంత కుమార్, బోనకల్ ఎస్సై సాయికుమార్ పర్యవేక్షించారు.అర్హులైన ప్రతి ఒక్కరు ప్రజా పాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని దరఖాస్తు ఫారాలు అందించవలసిందిగా ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో ఐకెపి సిబ్బంది లావూరి ఝాన్సీ భాయ్, వెంకటేశ్వర్లు,అంగన్వాడీ టీచర్స్, ఆశ వర్కర్లు,భాగం నాగేశ్వరరావు, వార్డ్ నెంబర్ సుక్కయ్య, మోటమర్రి సొసైటీ వైస్ ప్రెసిడెంట్ కావూరి శంకర్రావు, భాగం పాపారావు, రాజారావు, కావూరి జనార్దన్ రావు, కావూరి మధుసూదన్ రావు, మాజీ సర్పంచ్ మేడిపల్లి కోటేశ్వరరావు, గోవిందపురం సెక్రటరీ హిమబిందు, బోనకల్ మండల సెక్రెటరీలు, గ్రామ పంచాయతీ సిబ్బంది దారా సురేష్, రాములు తదితరులు పాల్గొన్నారు.

# రానేటి ప్రజా పాలన సభలు జరిగే గ్రామాల వివరాలు ఇవే

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ఈ నెల 29 శుక్రవారం రోజున 101 గ్రామాలలో సభలను నిర్వహించి ఆరు గ్యారంటీలపై ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని జిల్లా పంచాయతీ అధికారి జయసుధ తెలిపారు. శుక్రవారం ప్రజాపాలన కార్యక్రమం కొనసాగనున్న గ్రామాల వివరాలను ఆమె వెల్లడించారు. ఆర్మూర్ నియోజకవర్గం పరిధిలోని గుత్ప, గుత్పతండా, చేపూర్, ఫతేపూర్, పిప్రి, సురభిర్యాల్, దత్తాపూర్, డొంకేశ్వర్, బొంకన్పల్లి, కిందితండా, మాక్లూర్, ముల్లంగి (బి), ఆంధ్రనగర్, కొల్పూర్, నందిపేట, వెల్మల్ లో ప్రజాపాలన సభలు జరుగుతాయని తెలిపారు. అదేవిధంగా బాల్కొండ సెగ్మెంట్ లోని బుస్సాపూర్, నాగాపూర్, దేవక్కపేట, కొత్తతండా, రహత్నగర్, తాళ్ళపల్లి తండా, బషీరాబాద్, నాగపూర్, నరసాపూర్, కొనసముందర్, దూదిగాం, మెండోరా, పోచంపాడ్, దొన్కల్, శెట్పల్లి, సుంకెట్, తిమ్మాపూర్, ముప్కాల్, రెంజల్, వేంపల్లి, పచ్చలనడికుడ, వేల్పూర్, దోంచంద, గుమ్మిరియల్, తడపాకల్, తొర్తి లలో ప్రజాపాలన సభలు జరుగుతాయన్నారు. అలాగే బాన్సువాడ సెగ్మెంట్లోని నిజామాబాద్ జిల్లా పరిధిలో గల చందూర్, ఏక్లాస్పూర్, ఎత్తోండ, కోటగిరి, లింగాపూర్, గోవూరు, కొల్లూరు, కోడిచెర్ల, రుద్రూర్, మల్లారం, రాజ్ పేట్, శంకోరా, తగిలేపల్లి గ్రామాలలో సభలు జరుగుతాయన్నారు. బోధన్ నియోజకవర్గం పరిధిలోని లాంగ్డపూర్, మినార్పల్లి, నాగంపల్లి, పెగడాపల్లి, అబ్బాపూర్ (ఎం), అభంగపట్నం, కమలాపూర్, కోస్లీ, భాగేపల్లి, కూనేపల్లి, నీలా, రెంజల్, హున్సా, సాలంపాడ్ క్యాంప్, మంగళ్ పాడ్, ఎంఎస్సి ఫామ్, నెహ్రూనగర్, వడ్డేపల్లి గ్రామాలలో ప్రజాపాలన కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం పరిధిలోని బిల్యా తండా, చల్లగరిగే, ధనంబండ తండా, మద్దులతండా, మారియా తండా, వాడి, ఆరెపల్లి, ధర్మార్ (బి), నడిపల్లి, నడిపల్లి తండా, గంగారాం తండా, లోలం, మల్లాపూర్, తీర్మాన్ పల్లి, అర్గుల్, జక్రాన్పల్లి, లక్ష్మాపూర్, నారాయణపేట, భైరాపూర్, చిన్నాపూర్, కాల్పోల్, కులాస్పూర్, ధర్మారం (ఎం), ధర్మారం తండా, కేశాపూర్, కొండూరు, గోప్యతాండా, గోప్యనాయక్ తండా, పాకాల, వార్జున్ తండాలలో శుక్రవారం ప్రజాపాలన సభలు జరుగుతాయని డీపీఓ జయసుధ తెలిపారు.

# రోడ్డెక్కిన తోపుడు బండ్ల వ్యాపారాలు

## ఇబ్బందులు పడుతున్న వాహనదారులు

## మున్నాళ్ళ ముచ్చటగా అక్రమ నిర్మాణాల కూల్చివేతలు

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:



నిత్యం వేలాది వాహనాలు రాకపోకలు కొనసాగించే హయత్ నగర్ విజయవాడ రహదారిపై కొందరు రోడ్డుపైనే తోపుడు బండ్లు నిలిపి యదేచ్చగా తమ వ్యాపారాలు కొనసాగి స్తూ వాహనదారులకు బాటసారులకు తీవ్ర ఇబ్బందులు కలుగ చేస్తున్నారు.వాహనాల రాకపోకలు సాఫీగా కొనసాగేందుకు కొనసాగు తున్న విజయవాడ జాతీయ రహదారి రోడ్డు పనులు నత్త నడకతో పోటీ పడుతున్నాయి,ఈ క్రమంలో హయత్ నగర్ నుండి ఎల్బీనగర్ వైపు వెళ్లే దారిలో రోడ్డు వెడల్పు పనుల కారణంగా ట్రాఫిక్ ను డైవర్ట్ చేయడంతో కొంత దూరం ట్రాఫిక్ జామ్ ఏర్పడుతుంది.ఇదిలా ఉండగా భాగ్యలత నుండి హయత్ నగర్ హైవే బావర్చి వరకు రోడ్డు ప్రక్కన కొందరు చిరు వ్యాపారులు తోపుడుబండ్లపై రోడ్డుపైనే వ్యాపారాలు కొనసాగిస్తుండడంతో తోపుడు బండ్ల వద్ద కొనుగోలుకు వచ్చే వారు సైతం రోడ్డు పైనే తమ వాహనాలు నిలిపి కొనుగోలు చేస్తుండడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విజయవాడ జాతీయ రహదారికి ఆనుకొని కుంట్లూరు వైపు వెళ్లే రోడ్డులో నిత్యం వందలాది వాహన దారులు కుంట్లూరు బాచారం గ్రామాల నుండి హయత్ నగర్ మీదుగా తమ వ్యాపారాలు ఉద్యోగాలు ఇతర పనుల నిమిత్తం రాకపోకలు కొనసాగిస్తారు.రోడ్డు ప్రక్కనే కొందరు తోపుడు బండ్లు ఏర్పాటు చేసుకొని చిరు వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. అసలే ఇరుకైన ఈ రోడ్డులో సాయంత్రం అయిందంటే పూర్తిగా ట్రాఫిక్ జామ్ ఏర్పడుతుంది. గతంలోనూ ఈ రోడ్డు ప్రక్కన సంబంధిత అధికారుల నుండి ఎలాంటి అనుమతులు లేకుండా వ్యాపారాలు కొనసాగిస్తున్న వారి డబ్బాలను జిహెచ్ఎంసి అధికారులు తొలగించడం జరిగింది. కొద్ది రోజులు ఈ రోడ్డులో రాకపోకలు సజావుగా సాగిన చాప కింద నీరులా మళ్లీ రోడ్డు ప్రక్కన తోపుడు బండ్లు ప్రత్యక్షమై తిష్ట వేస్తున్నాయి.వచ్చే సంక్రాంతి పండుగ సందర్భంగా సెలవులకు హైదరాబాదు నగరం నుండి తమ స్వగ్రామాలకు వేలాదిమంది వెళ్లడం జరుగుతుంది. ట్రాఫిక్ సమస్య ఇప్పుడే ఇలా ఉంటే సంక్రాంతి పండుగ ముందు మరింతగా పెరిగే అవకాశం ఉంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్ల పైన తిష్ట వేసిన తోపుడుబండ్లను తొలగించి ట్రాఫిక్ కు ఇబ్బంది కలగకుండా చూడాలని ఈ మార్గంలో నిత్యం రాకపోకలు కొనసాగించే వాహనదారులు బాటసారులు సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.



# పెద్ద మల్లారెడ్డిలో ప్రజా పాలన షురూ

టైమ్స్ ఆఫ్ వార్త-భిక్కనూర్



పెద్ద మల్లారెడ్డి గ్రామంలో ప్రజా పాలన కార్యక్రమాన్ని ఎంపీ ఓ ప్రవీణ్ కుమార్, ఎమ్మార్వో శివప్రసాద్ గ్రామపంచాయతీ కార్యదర్శి లక్ష్మి గ్రామ సర్పంచ్ లక్ష్మీ రాజలింగం ప్రారంభించారు. గ్రామస్తుల నుండి అభయ హస్తం గ్యారంటీల దరఖాస్తులను స్వీకరించారు. దరఖాస్తుతో పాటు జతపరిచే పత్రలపై, దరఖాస్తులో పొందుపరిచే విషయాలపై ప్రజలకు సూచనలు, సలహాలు అందించారు. గ్రామంలో 1442 కుటుంబాలకు గాను 14 కౌంటర్లు ఏర్పాటు చేసినందున ఆందోళన చందొద్దని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు కోడూరు సాయ గౌడ్. మంజుల రాములు. గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులు పిల్లి సంతోష్. నట్ట లింగం. కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకుడు టెంట్ హౌస్ స్వామి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 28 నుంచి ఇంటర్ పరీక్షలు

(మొదటి పేజీ తరువాయి)..

విద్యార్థులకు కూడా 2023-24లో జాయిన్ అయిన వి ద్యార్థులకు మాత్రమే ఫిబ్రవరి 16వ తేదీన(ఒక్క రోజు) మాత్రమే ఇంగ్లీష్ మొదటి సంవత్సరం ఫైనల్ ప్రాక్టికల్ నిర్వహిస్తారు. ఎథిక్స్, హ్యూమన్ వాల్యూస్ పరీక్ష ఈ విద్యా సంవత్సరానికి ముందు ప్రవేశించిన పాత విద్యార్థులకు, బ్యాక్ లాగ్ ఉన్న విద్యార్థులకు ఫిబ్రవరి 17న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహిస్తారు.

# ఎర్రకోటపై కాంగ్రెస్ జెండా ఖాయం

(మొదటి పేజీ తరువాయి)..

బీజేపీ డబుల్ ఇంజిన్ అని పదేపదే చెబుతోందని, డబుల్ ఇంజిన్ అంటే మోదీ, అదానీ అని రేవంత్ విమర్శించారు. రాహుల్‌గాంధీ పార్లమెంట్‌లో అదానీ గురించి నోరు విప్పగానే ఆ ఇంజిన్ ఆగిపోయిందని ఎద్దేవా చేశారు. మోదీ ఎప్పుడూ చప్పన్ ఇంచ్ ఛాతీ అని గొప్పలు చెప్పుకుంటారని, కానీ ఆయన నేతృత్వంలో నడుస్తున్న లోక్‌సభలోనే ఒక సామాన్యుడు ప్రవేశించి హంగామా చేస్తుంటే ఏమీ చేయలేకపోయారని విమర్శించారు. 'మోదీ జీ..మీరు ఒక సామాన్య వ్యక్తిని పార్లమెంట్‌లోకి రాకుండా ఆపలేకపోయారు. రేపు ఎర్రకోట మీద కూడా కాంగ్రెస్ జెండా ఎగరకుండా ఆపడం కూడా మీతరం కాదు..' అని అన్నారు. జనవరి 14 నుంచి రాహుల్‌గాంధీ 'భారత్ న్యాయ యాత్ర' మణిపూర్ నుంచి మహారాష్ట్ర వరకు కొనసాగుతుందని, దీనితో మోదీ ఇంజిన్ షెడ్డుకు వెళ్లక తప్పదని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకొచ్చి దేశాన్ని కాపాడుకుందామని, ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుని పనిచేయాలని విజ్ఞప్తి చేశారు.

# విపరీతంగా పెరిగిన చలి..

(మొదటి పేజీ తరువాయి)..

సెల్సియస్ గరిష్ట ఉష్ణోగ్రత నమోదు కాగా ఆదిలాబాద్లో కనిష్టంగా 11.2 డిగ్రీలు నమోద య్యింది. చాలాచోట్ల సాధారణం కంటే 3.65 డిగ్రీల మేర తక్కువగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. వాతావరణంలో వేగంగా వస్తున్న మార్పులతో అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నట్లు వైద్యులు హెచ్చరిస్తున్నారు. సరైన జాగ్రత్తలు పాటించాలని సూచిస్తు న్నారు. కరోనా వ్యాప్తి గతం కంటే గణనీయంగా తగ్గింది. కానీ, ఇంకా పూర్తిగా ముప్పు మాత్రం తొలిగిపోలేదు. దీంతో..ఈ చలి సమయంలో మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని వైద్యులు సూచిస్తున్నారు. ప్రధానంగా..ఈ చలి కారణంగా శరీర ఉష్ణోగ్రతలు వేగంగా తగ్గిపోతాయి. ఆ సమయంలో శరీరంలో ఎక్కు వ భాగం కవర్ అయ్యే విధంగా దుస్తులు ధరించాల్సిన అవసరం ఉంది.

**కరోనా ముప్పు పూర్తిగా తొలిగిపోలేదు... :** చలి సమయంలో వీలైనంత వరకు బయట తిరగకుండా పనులు త్వరగా ముగించుకుని ఇంటికి చేరుకోవాలి. చలి కాలంలో రాత్రి వేళ గుండెపోటులు ఎక్కువగా నమోదవుతుం టాయని వైద్యులు చెబుతున్నారు. మధ్యరాత్రి.. తెల్లవారు జాముల్లో హార్ట్ ఎటాక్కు ఆస్కారం ఉంటుందని విశ్లేషిస్తున్నారు. చలికి రక్తనాళాల్లో ప్రసరణ తగ్గిపోవడం తో పాటుగా రక్తం గడ్డకట్టడంతో ఈ పరిస్థితి తలెత్తుతుందని వివరిస్తున్నారు. హృద్రోగులు,ఇతర దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలున్నవాళ్లు తప్పకుండా స్వెట్టర్స్ వేసుకుని ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు.

**ఊపరితిత్తుల సమస్యల ఉన్నవారు మరింత జాగ్రత్తగా :** ఆస్తమా,ఊపిరితిత్తుల సమస్యలున్నవాళు జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉంది.చలిగాలుల ప్రభావంతో ఇలాంటి వాళ్లు త్వరగా అనారోగ్య సమస్యలకు గురి కావొచ్చని చెబుతున్నారు. అలాంటివాళ్లు ఇబ్బందులు తలెత్తితే వీలైనంత త్వరితంగా వైద్యులను సంప్రదించి చికిత్స పొందాలని సూచిస్తున్నారు. చలికాలంలో కాలుష్య ప్రభావంతో పొగమంచుకు ఎక్కువ ఆస్కారం ఉంటుంది. మధ్యరాత్రి నుంచి తెల్లవారుజాము వరకు ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతుంటాయి. వాతావరణ పరిస్థితులను గమనించి ప్రయాణాలు సాగించడం మంచిదని..చలికాలంలో మితిమీరిన ఎక్సర్సైజులు చేయడం కూడా మంచిది కాదని వైద్యులు చెబుతున్నారు.

**వైద్యుల హెచ్చరికలు - సూచనలు...** ప్రస్తుతం కోవిడ్-19 వ్యాప్తి కొనసాగుతున్నందున జలుబు, జ్వరం, దగ్గు వస్తే జాగ్రత్తగా ఉండాలని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఈ లక్షణాలు తీవ్రమైతే కోవిడ్-19 పరీక్ష చేయించుకోవాలని..ఇదే సమయంలో పరీక్ష ఫలితం వచ్చే వరకు వేచిచూడకుండా వైద్యుల సూచనలతో తగిన విధంగా మందులు వాడాలని చెబుతున్నారు. స్వీట్లు, ఐస్క్రీమ్, కూల్డ్రింక్స్లు వీలైనంత తగ్గించాలని... తాగునీరు కూడా చల్లగా కాకుండా గోరువెచ్చగా చేసి తాగితే మంచి ఫలితం ఉంటుందని వైద్యులు సూచిస్తున్నారు.

**వేగంగా తగ్గిపోతున్న ఉష్ణోగ్రతలు...** దీర్ఘకాలిక సమస్యలున్న వాళ్లు సరైన సమయానికి మందులు వేసుకోవాలని.. వైద్యులు సూచించిన సమయాల్లో కాకుండా ఆలస్యంగా మందులు వేసుకుంటే ఇబ్బందులు తప్పవని హెచ్చరిస్తున్నారు. ఇక, ఇదే సమయంలో వాతావారణ శాఖ అధికారులు సైతం గత రెండు,మూడు రోజులుగా కనిష్ట ఉష్ణోగ్రతలు వేగంగా తగ్గిపోతున్నాయని వివరించారు. వాతావరణంలో మరో వారం రోజుల వరకు ఇలాగే మార్పులు నమోదవుతాయని స్పష్టం చేస్తున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో గరిష్ట, కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే కొంచెం అటుఇటుగా ఉన్నాయని వివరించారు.

# సైబరాబాద్ పరిధిలో ఇద్దరు ఇన్స్పెక్టర్‌ల పై సస్పెండ్ వేటు

## కేపీహెచ్ బి ఇన్‌స్పెక్టర్ వెంకట్, ఆర్.జి.ఐ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు సస్పెండ్.

## ఇద్దరు ఇన్‌స్పెక్టర్ లను సస్పెండ్ చేస్తూ సిపి అవినాష్ మహంతి ఆదేశాలు జారీ....



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కేపీహెచ్‌బి లో వ్యక్తిని అక్రమంగా నిర్బంధించి చిత్ర హింసలకు గురి చేసి నందుకు ఇన్‌స్పెక్టర్ పై వేటు. భార్యా భర్తల వివాహంలో వివాదంలో జోక్యం చేసుకొని వ్యక్తిని చితక బాదిన ఇన్స్పెక్టర్. ఆర్.జి.ఐ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసును సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీ. ఒక కేసు విషయంలో సరిగా విచారణ చేయనందుకు శ్రీనివాస్ నీ సస్పెండ్ చేసిన సిపి అవినాష్ మహంతి.. అవినీతి, అక్రమాల అధికారుల పై వేటు.ఫైరవీల లేటర్స్ కి చెక్, గత దందాల పై ఫోకస్.తమదైన స్టైల్లో కొత్త సీపీల కొరడా ?బీఆర్ఎస్ నేతలతో అంటగాగి అక్రమంగా సంపాదించి ఎస్‌హెచ్‌ఓల పై నిఘా? డ్రగ్స్ మాటున సిఐ నుంచి కమిషనర్స్ వరకు కోట్లు దొచుకున్నారు.కాల్ లిస్ట్ లో వాళ్ల పేర్లు ఉంటే చాలు ఇరికించి డబ్బులు దండుకున్న వైనం.తాజాగా బదిలీ అవుతామని తెలిసి అందిన కాడికి దొచుకుంటున్న ఎస్ఓటీ సీఐ. ఎస్ ఓ టీ సిఐ శివప్రసాద్ తీరు పై పిర్యాదులు చేయడానికి సిద్ధమయిన బాధితులు.గతంలో ఎన్ని వార్తలు వచ్చిన పట్టించుకోని ఉన్నతాధికారులు.ఎస్ ఓ టీ పేరుతో ధో నెంబర్ దందాలతో అంటకాగుతున్నట్లు సోషల్ మీడియాలో వైరల్.పోలీస్ శాఖలో ప్రక్షళణ జరిగితేనే పాలనలో పారదర్శకత గతంలో నేతలకు మేత పెట్టితెనే లేటర్స్,ఫోస్టింగ్ లు.ఆ దందాల పై తాజాగా సస్పెన్షన్లు, ఎంక్వయిరీలు షురూ..

# మాక్లూర్‌లో ఘనంగా కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం



టైమ్స్ అఫ్ వార్త -మాక్లూర్.

మాక్లూర్ మండలకేంద్రములో శుభాష్ కూడలిలో, కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మాక్లూర్ మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి కార్యకర్తలు ఘనంగా జరుపుకొన్నారు .కాంగ్రెస్ పార్టీ 139వ అవిర్భవ దినోత్సవం పురస్కరించుకొని మండల అధ్యక్షులు రవిప్రకాష్, మరియు మాక్లూర్ మాజీసర్పంచ్ రాజేందర్ ఆధ్వర్యములో, కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ.కాంగ్రెస్ పార్టీ స్వాతంత్ర ఉద్యమంలో పోరాడి దేశానికి స్వా తంత్రం రావటానికి ముఖ్య పాత్రపోషిందని అన్నారు.అలాగే రాష్ట్రం ఏర్పడానికి కాంగ్రెస్ పార్టీఏ కారనమని అన్నారు. కార్యక్రమములో వీరితోపాటు స్వామి, జైల్ సింగ్, హలీం,బ్యాగరి రాజు,ఆరిఫ్.మామూళ్ళ శ్రీను,బైంసా పాషా, వెంకటాపూర్ విఠల్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ధీరుబాయ్ అంబానీ జన్మదిన వేడుకలు

## రైతులకు అవగాహన సదస్సు




టైమ్స్ ఆఫ్ వార్త - బిబిపేట కామారెడ్డి

జిల్లాలోని బీబీపేట్ మండల కేంద్రంలో ధీరుబాయి అంబానీ జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కిసాన్ మేల, పర్యావరణ అనుకూల సుస్థిర వ్యవసాయ పద్దతులు, సాంకేతికతపై శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసారు. రిలయన్స్ ఫౌండేషన్, కామారెడ్డి వారి ఆద్వర్యంలో బీబీపేట్ మండలంలోని ఉప్పర్ పల్లి, ఇస్సానగర్ గ్రామ రైతులకు పర్యావరణ అనుకూల వ్యవసాయ పద్దతులు, సాంకేతికతపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా రిలయన్స్ ఫౌండేషన్ ప్రతినిధి సతీష్ మాట్లాడుతూ వ్యవసాయ సమగ్ర పద్ధతులపై క్లుప్తంగా వివరించారు. రైతులు రసాయన పద్ధతులు తగ్గించి పర్యావరణ అనుకూల పద్ధతులు పాటించాలని తెలియజేశారు. జీవ సంబంధిత ఎరువులైన అజటో బ్యాక్టర్, రైజోబియం వంటిని వాడటం వలన వాతావరణ కాలుష్యం జరగకుండా, పంట అభివృద్ధికి ఏ విధంగా దోహద పడతాయనే అంశాలపై వివరించారు. రైతులు భూసార పరీక్షల ద్వారా అందించిన ఫలితాల ప్రకారం ఎరువులు వేసుకోవాలని తెలిపారు. అధికంగా ఎరువులు ఉపయోగించడం ద్వారా భూసారం దెబ్బతింటుందని, రైతు సేంద్రీయ ఎరువులు ఉపయోగించి భూసారాన్ని కాపాడుకోవాలని సూచించారు. అదేవిధంగా రైతులకు యాజమాన్య పద్ధతులు పైన సలహాలు ఇచ్చారు. 1.గ్రామాల్లో వివిధ రకాల నీటి నిల్వ కట్టడాల గురించి,2. నీటి బడ్జెట్ గురించి 3.చెక్ డ్యామ్స్ ,4.బొర్వెల్ రిసెర్చ్ పాయింట్ గురించి,5.బోర్ పాయింట్స్ గురించి వివరించారు.రైతులు అధికంగా ఎరువులు వేయడం వల్ల పెట్టుబడి ఖర్చులు పెరగడమే కాకుండా వాతావరణం దెబ్బతింటుందని, రైతులు సిఫారసు మేరకు ఎరువులు వినియోగించాలని తెలిపారు. రిలయన్స్ ఫౌండేషన్ గ్రామాలలో చేస్తున్న వివిధ కార్యక్రమాలను వివరించారు.అలాగే వర్మీ కంపోస్ట్ పై బీబీపేట్ గ్రామానికి చెందిన సిద్ధిరాములు రైతులకి వివరించారు. ఈ కార్యక్రమాలో కుర్ల సిద్ధరాములు, వ్యవసాయ అధికారి రాఘవులు, సొసైటీ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, రైతులు, అధికారులు పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం,
29-12-2023


## ఈగిల్ నుంచి ఎండో పాట విడుదల




టాలీవుడ్ హీరో రవితేజ కాంపౌండ్ నుంచి వస్తున్న తాజా చిత్రం ఈగల్ కార్తీక్ ఘట్టమనేని డైరెక్ట్ చేస్తున్నాడు. అనుపమ పరమేశ్వరన్ , కావ్య థాపర్ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని జనవరి 13న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్‌లో భాగంగా ఏదో ఒక అప్‌డేట్ అందిస్తున్నారు టీం మెంబర్స్. ఈగల్ నుంచి సెకండ్ సింగిల్ అప్‌డేట్ అందించారు. తాజాగా మేకర్స్ ఈగల్ నుంచి గల్లంతే గల్లంతే అంటూ సాగే రెండో పాటను మేకర్స్ లాంఛ్ చేశారు. రవితేజ, కావ్యథాపర్ మధ్య వచ్చే ఈ సాంగ్ ఫీల్ గుడ్ మెలోడీ ట్రాక్‌తో మ్యూజిక్ లవర్స్‌ను ఇంప్రెస్ చేసేలా సాగుతుంది. ఇప్పటికే లాంఛ్ చేసిన ఎజీటబీఓజీఈఆజీ లిరికల్ వీడియో సాంగ్ ఊరమాస్ స్టెప్పులతో సాగుతూ అభిమానులు, మూవీ లవర్స్‌ను ఫుల్ ఎంటర్‌టైన్ చేస్తోంది. ఈగల్‌లో నవదీప్, శ్రీనివాస్ అవసరాల, మధుబాల కీలక పాత్రలు పోషిస్తున్నారు. మేకర్స్ ఇప్పటికే లాంఛ్ చేసిన ఈగల్ పోస్టర్లు, స్టైలిష్ లుక్, ట్రైలర్ అప్‌డేట్ లుక్ సోషల్ మీడియాలో వైరల్ అవుతూ.. సినిమాపై సూపర్ బజ్ క్రియేట్ చేస్తున్నాయి. విషం మింగుతాను.. విశ్వం తిరుగుతాను.. ఊపిరి ఊదుతాను.. కాపలా అవుతాను.. విధ్వంసం నేను.. విధ్వంసాన్ని ఆపే వినాశనం నేను.. అంటూ ట్రైలర్‌లో మాస్ మహారాజా రవితేజ స్టైల్‌లో సాగుతున్న మార్క్ డైలాగ్స్ అంచనాలు అమాంతం పెంచేస్తున్నాయి. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు.

## సరిపోదా శనివారంలో కొత్త లుక్‌లో నాని



హీరో నాని, దర్శకుడు వివేక్ ఆత్రేయ రెండో సారి కలసి పని చేస్తున్న 'సరిపోదా శనివారం' చిత్రం తాజా షెడ్యూల్ బుధవారం మొదలైంది. ఈ చిత్రంలో నాని పూర్తి స్థాయి యాక్షన్ పాత్ర పోషిస్తున్నారు. డీవీవీ దానయ్య, కల్యాణ్ దాసరి భారీ బ్జడెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. 'గత నెలలో ఒక షెడ్యూల్ పూర్తి చేశాం. బుధవారం నుంచి కొత్త షెడ్యూల్ ప్రారంభించాం. లెంగ్తీ షెడ్యూల్ ఇది. యాక్షన్ ఎపిసోడ్స్‌తో పాటు ప్రధాన తారాగణం పాల్గొనగా కొంత టాకీ పార్ట్ కూడా చిత్రీకరిస్తాం. ఈ సినిమాలో నాని రగ్గడ్ లుక్‌లో కనిపించి, అందరినీ అలరిస్తారు' అని నిర్మాతలు చెప్పారు. ప్రియాంక అరుళ్ మోహన్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో ఎస్.జె.సూర్య కీలక పాత్ర పోషిస్తున్నారు. జేక్స్ బిజోయ్ సంగీతాన్ని సమకూరుస్తుండగా, మురళీ జి సినిమాటోగ్రాఫర్‌గా పని చేస్తున్నారు. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో ఈ చిత్రాన్ని విడుదల చేస్తామని నిర్మాతలు చెప్పారు.

# హైదరాబాద్‌లో గేమ్ ఛేంజర్

### తదుపరి షెడ్యూల్ మొదలు పెట్టిన శంకర్

టాలీవుడ్ స్టార్ యాక్టర్ రాంచరణ్ టైటిల్ రోల్‌లో నటిస్తున్న చిత్రం గేమ్‌ఛేంజర్ స్టార్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో బాలీవుడ్ బ్యూటీ కియారా అద్వానీ ఫీమేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. పొలిటికల్ థ్రిల్లర్ జోనర్‌లో వస్తోన్న గేమ్ ఛేంజర్ షూటింగ్ దశలో ఉంది. కాగా ఎప్పుడూ ఏదో ఒక అప్‌డేట్ నెట్టింట హల్ చల్ చేస్తూనే ఉంది. లేటెస్ట్ షూటింగ్ అప్‌డేట్ బయటకు వచ్చింది. తాజా సమాచారం ప్రకారం గేమ్ ఛేంజర్ నయా షెడ్యూల్ షూటింగ్ నేడు హైదరాబాద్‌లో షురూ అయింది. శ్రీకాంత్, సముద్రఖని, ఎస్‌జే సూర్య ఇతర నటీనటులపై వచ్చే సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారని టాక్.. కాగా రాంచరణ్ త్వరలోనే సెట్స్‌లో జాయిన్ కాబోతున్నాడట. గేమ్‌ఛేంజర్‌లో రాజోలు భామ అంజలి, బాలీవుడ్ నటుడు హ్యారీ జోష్, ఎస్‌జే సూర్య, నవీన్ చంద్ర, శ్రీకాంత్, సముద్రఖని, జయరామ్, సునీల్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని భారీ బ్జడెట్, హై టెక్నికల్ వాల్యూస్‌తో శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు తెరకెక్కిస్తున్నారు. గేమ్ ఛేంజర్‌కు పాపులర్ డైరెక్టర్ కార్తీక్ సుబ్బరాజు కథనందిస్తుండగా.. సాయిమాధవ్ బుర్రా డైలాగ్స్ అందిస్తున్నారు. తెలుగు, తమిళం, హిందీ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానున్న ఈ చిత్రానికి ఎస్ థమన్ సంగీతం అందిస్తున్నాడు. రాంచరణ్ మరోవైపు ఉప్పెన ఫేం బుచ్చిబాబు సాన డైరెక్షన్‌లో ఆర్‌సీ 16కు కూడా ఇప్పటికే గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు. ఈ మూవీలో ఫీ మేల్ లీడ్ రోల్‌లో సాయిపల్లవిని తీసుకున్నట్టు వార్తలు వస్తుండగా.. రాంచరణ్ టీం నుంచి క్లారిటీ రావాల్సి ఉంది.








# చిరంజీవే నా స్ఫూర్తిప్రదాత

### నటుడు విక్టరీ వెంకటేశ్

కలియుగ పాండవులు సినిమాతో దగ్గుబాటి ఫ్యామిలీ నుంచి హీరోగా సిల్వర్ స్క్రీన్‌పై మెరిశాడు వెంకటేశ్ . కామెడీ, ఫ్యామిలీ, యాక్షన్.. ఇలా అన్ని ఎలిమెంట్స్‌తో కూడిన సినిమాలతో వినోదాన్ని అందించడం వెంకీ స్పెషాలిటీ. తన యాక్టింగ్‌తో కోట్లాదిమంది అభిమానులను సంపాదించుకున్న వెంకటేశ్ ప్రస్తుతం వెంకీ 75 సినిమాతో బిజీగా ఉన్నాడని తెలిసిందే. తాజాగా వెంకీ మామ సినిమాటిక్ జర్నీ సెలబ్రేషన్ ఈవెంట్ నిర్వహించారు. ఈవెంట్‌కు మెగాస్టార్ చిరంజీవి ముఖ్యఅతిథిగా హాజరయ్యాడు. ఈ సందర్భంగా వెంకీ మాట్లాడిన మాటలు అందరిలో జోష్ నింపాయి. చిరంజీవి ఇక్కడ లేకుంటే నేను సినిమాల నుంచి తప్పుకొని ఇప్పటికే హిమాలయాలకు వెళ్లేవాడినంటూ చెప్పుకొచ్చాడు వెంకటేశ్. చిరంజీవి సుమార్ 9 ఏండ్ల సుదీర్ఘ విరామం తర్వాత ఖైదీ నం 150 సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్టు కొట్టడం చూసి.. నా అభిమానులకు వినోదాన్ని పంచడం కొనసాగించాలని ఫిక్స్ అయ్యా. అప్పుడే ఖచ్చితంగా యాక్టింగ్ కొనసాగించాలని అనుకున్నా. యాక్టింగ్ ఇక ఆపను అంటూ వెంకీ మామ నుంచి ఆసక్తికర కామెంట్స్ వచ్చేసరికి ఆడిటోరియం అంతా అరుపులు, విజిల్స్, ప్రశంసలతో హోరెత్తిపోయింది. వెంకటేశ్ కాంపౌండ్ నుంచి యాక్షన్ థ్రిల్లర్ జోనర్‌లో వస్తోన్న సైంధవ్ చిత్రానికి హిట్ ఫేం శైలేష్ కొలను దర్శకత్వం వహిస్తున్నాడు. సైంధవ్ జనవరి 13న సంక్రాంతి కానుకగా తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ప్రమోషనల్ ఈవెంట్స్‌తో బిజీగా ఉంది వెంకీ టీం. చందప్రస్థ ఫిక్షనల్ పోర్ట్ ఏరియా బ్యాక్‌డ్రాప్ మిషన్ నేపథ్యంలో సాగుతున్న ఈ చిత్రంలో జెర్సీ ఫేం శ్రద్ధా శ్రీనాథ్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోండగా.. బాలీవుడ్ యాక్టర్ నవాజుద్దీన్ సిద్దిఖీ, ఆర్య, రుహానీ శర్మ, ఆండ్రియా జెర్మియా కీలక పాత్రలు పోషిస్తున్నారు. నవాజుద్దీన్ సిద్దిఖీ ఈ మూవీతో టాలీవుడ్ ఎంట్రీ ఇస్తున్నాడు. ఇప్పటికే సైంధవ్ రోల్స్ ఇంట్రడక్షన్ వీడియో నెట్టింట హల్ చల్ చేస్తోంది. సైంధవ్‌లో శ్రద్ధా శ్రీనాథ్ మనోజ్ఞగా, రుహానీ శర్మ డాక్టర్‌గా, నవాజుద్దీన్ సిద్దిఖీ వికాస్ మాలిక్ పాత్రలో, కోలీవుడ్ యాక్టర్ ఆర్య మానస్ పాత్రలో కనిపించనున్నారు. సైంధవ్ గ్లింప్స్ వీడియో ఇప్పటికే సినిమాపై అంచనాలు పెంచుతోంది. సైంధవ్ మూవీని నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై వెంకట్ బోయనపల్లి తెరకెక్కిస్తుండగా.. సంతోష్ నారాయణన్ సంగీతం అందిస్తున్నాడు.



# విజయ్‌కాంత్ మృతికి టాలీవుడ్ దిగ్భ్రాంతి



### చిరు,పవన్ కళ్యాణ్, మోహన్‌బాబుల సంతాపం

డీఎండీకే అధ్యక్షుడు, సినీ నటుడు విజయకాంత్ మరణం వార్తతో కోలీవుడ్‌తోపాటు సౌత్ సినిమా ఇండస్ట్రీ తీవ్ర దిగ్భ్రాంతికి లోనైంది. సినీలోకం కెప్టెన్ అని పిలుచుకునే మనిషి దూరమయ్యాడంటూ కన్నీరు మున్నీరవుతున్నారు. ఈ మేరకు పలు సినీ సెలబ్రిటీలు విజయకాంత్ కు సోషల్ మీడియా వేదికగా నివాళులు అర్పిస్తున్నారు. 'మన 'పురట్చి కలైంగర్', 'కెప్టెన్' విజయకాంత్ ఇకలేరని తెలిసి గుండె బద్దలైనట్టయింది. ఆయన గొప్ప వ్యక్తి. మాస్ హీరో. మంచి వ్యక్తిత్వం ఉన్న మనిషి. తెలివైన రాజకీయ నాయకుడు. డైరెక్ట్‌గా తెలుగు చిత్రాల్లో నటించనప్పటికీ ఇక్కడ కూడా ఎంతోమంది సినీ ప్రేమికుల ప్రేమను పొందారు. ఇప్పుడు తిరిగిరాని లోకాలకు వెళ్లి శూన్యాన్ని మిగిల్చారు. ఆయన అభిమానులకు, కుటుంబ సభ్యులకు నా సానుభూతి తెలుపుతున్నా. ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నా' అని చిరంజీవి ట్వీట్ చేశారు. విజయకాంత్ కన్నుమూశారని తెలిసి చింతిస్తున్నాను. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను. కుటుంబ కథాంశాలతోపాటు సామాజిక, అంశాల మేళవింపుతో యాక్షన్ చిత్రాలు ఎక్కువ చేశారు. ఆపదలో ఉన్న వారిపట్ల మానవతా దృక్పథంతో స్పందించే వారు. ఆయనకు తొలి అడుగులో ఎదురైన ఫలితానికి అధైర్యపడక రాజకీయాల్లో నిలబడ్డారు. ఆయనకు సినీ సహచరుల నుంచి అవమానాలు ఎదురైనా వెనక్కి తగ్గలేదు. ఆ తత్వంతోనే తమిళనాడు అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా ప్రజల పక్షం వహించారు. విజయకాంత్ గారిని చివరిసారి 2014లో పార్లమెంట్ సెంట్రల్ హాల్లో కలిశాను. తమిళనాడు రాష్ట్రానికి ముఖ్యమంత్రి కాదగ్గ నాయకుడు అని ఎందరో భావించారు. ఆరోగ్యం క్రమంగా క్షీణించడంతో తుదిశ్వాస విడిచారు. ఆయన రాజకీయ వారసత్వాన్ని ఆయన సతీమణి శ్రీమతి ప్రేమలత గారు కొనసాగిస్తారని ఆశిస్తున్నానని పవన్ కల్యాణ్ నివాళి అర్పించారు. 'నా మిత్రుడు, దిగ్గజ నటుడు విజయకాంత్ మృతి చెందడం బాధాకరం. చెన్నైలో ఉన్నప్పుడు ఆయనతో లెక్కలేనన్ని క్షణాలు గడిపాను. ఎంతో స్నేహంగా ఉండేవాళ్లం. ఆయనతో బంధం నా జీవితంలో ఓ ముఖ్యమైన భాగం. ఆయన కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నానని నటుడు, నిర్మాత డాక్టర్ మోహన్‌బాబు తెలిపారు. విజయకాంత్ గారి మరణం విచారకరం. ఆయన జ్ఞాపకాలతో ఆయన కుటుంబసభ్యులు సాంత్వన పొందాలని , భగవంతుడు వారికి మనోధైర్యాన్ని ఇవ్వాలని కోరుకుంటున్నట్లు నటుడు రవితేజ తెలిపారు. నా మొదటి సినిమానే విజయకాంత్‌తో కలిసి నటించే అవకాశం రావడం నా అదృష్టం. ఎన్నో సలహాలిచ్చారు. ఆయనకు ఎప్పటికీ రుణపడి ఉంటానని నటుడు సోనుసూద్ తెలిపారు.

## వైసిపిపైనా సినిమా తీస్తా

### నట్టికుమార్ ప్రకటన



రామ్‌గోపాల్ వర్మ ఒక డైరెక్టర్ అని.. వైసీపీ వాళ్లు డబ్బులిస్తే వ్యూహం సినిమా తీశాడని సినీ నిర్మాత కమ్ డైరెక్టర్ నట్టి కుమార్ పేర్కొన్నారు. డబ్బులిచ్చారు కాబట్టి వైసీపీపై వర్మకు సానుభూతి ఉంటుందన్నారు. కానీ సినిమాలు చూసి ప్రజలు ఓట్లు వేసే రోజులు పోయాయన్నారు. వ్యూహం సినిమా తాను చూస్తానని.. వెంటనే వైసీపీకి వ్యతిరేకంగా సినిమా తీస్తానని నట్టి కుమార్ తెలిపారు. ఎంపీ రఘురామ కృష్ణరాజుకు చిత్ర హింసలు, వివేకానందరెడ్డి మర్డర్ ఎలా జరిగింది? వైసీపీ అరాచకాలపై నేను సినిమాలు తీసి సమాధానం చెబుతా. వివేకానంద మర్డర్ ఎందుకు చేశారో చెప్పలేని పరిస్థితుల్లో ఏపీ ప్రభుత్వం ఎందుకు ఉంది. సినీ పరిశ్రమ మొత్తం టీడీపీ వైపు ఉంది. ప్రస్తుతం సినీ రంగం భయంతో ఉంది. త్వరలో టీడీపీకి మద్దతుగా అందరూ వస్తారు. రాష్ట్ర ప్రజల బాగు కోసం నేను టీడీపీకి సపోర్ట్ చేస్తున్నా. చంద్రబాబుని త్వరలో కలిసి నా ప్రత్యక్ష రాజకీయాలపై కార్యచరణ ప్రకటిస్తా. విశాఖలో సినీ రంగానికి ప్రభుత్వ స్టూడియో నిర్మాణం కావాలని లోకేష్ గారిని అడిగాను. సినిమా హబ్ గా విశాఖను తీసుకువస్తాం. టీడీపీ, జనసేనకి 130 నుంచి 150 సీట్లు వస్తాయి. వైసీపీ 29 సీట్లకు పరిమితమవుతుంది. కాపులపైన, రంగా పైన ప్రేమ ఉంటే నాలుగున్నరేళ్లలో అమర్నాథ్, పేర్ని నాని, అంబటి ఎందుకు విచారణ చేపట్టలేదని..ముద్రగడ పద్మనాభం ఎందుకు మాట్లాడలేదని నట్టి కుమార్ ప్రశ్నించారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం,
29-12-2023


# 408 పరుగులకు దక్షిణాఫ్రికా ఆలౌట్



సెంచరియన్ లో జరుగుతున్న తొలి టెస్టులో టీమిండియాపై ఆతిథ్య దక్షిణాఫ్రికా మొదటి ఇన్నింగ్స్ లో భారీ స్కోరు చేసింది. డీన్ ఎల్గార్ (185) సెంచరీ చేయగా.. మార్కో యన్సెన్ (84 నాటౌట్), డేవిడ్ బెడింగ్ హామ్ (56) అర్ధసెంచరీలతో దక్షిణాఫ్రికా మొదటి ఇన్నింగ్స్ లో 9 వికెట్లు కోల్పోయి 408 పరుగులు చేసింది. అయితే ఈ మ్యాచ్ లో కెప్టెన్ టెంబా బవుమా గాయం కారణంగా బ్యాటింగ్ చేయలేదు. తొలి ఇన్నింగ్స్ లో దక్షిణాఫ్రికాకు 163 పరుగుల ఆధిక్యం లభించింది. కాగా.. టీమిండియా బౌలర్లలో జస్ప్రీత్ బుమ్రా 4 వికెట్లు పడగొట్టాడు. మహ్మద్ సిరాజ్ 2, శార్దూల్ ఠాకూర్, ప్రసిద్ధ్ కృష్ణ , రవిచంద్రన్ అశ్విన్ తలో వికెట్ తీశారు. ఈ మ్యాచ్?లో టాస్ గెలిచిన దక్షిణాఫ్రికా బౌలింగ్ ఎంచుకుంది. తొలి ఇన్నింగ్స్?లో టీమిండియా 245 పరుగులకు ఆలౌట్ అయింది. ఆట ఇవాళ మూడో రోజు జరుగుతుంది. మరో రెండున్నర రోజుల ఆట మిగిలి ఉండటంతో మ్యాచ్ ఫలితంపై ఆసక్తి నెలకొంది. రెండో ఇన్నింగ్స్ లో టీమిండియా కూడా 400 పైచిలుకు స్కోరు సాధిస్తే, దక్షిణాఫ్రికా ముందు ఓ మోస్తరు లక్ష్యం ఉంచే అవకాశం ఉంటుంది. ఇదిలా ఉంటే.. రెండో ఇన్నింగ్స్ ప్రారంభంలోనే భారత్ కు ఎదురుదెబ్బ తగిలింది. కెప్టెన్ రోహిత్ శర్మ ఏమీ పరుగులు చేయకుండానే కగిసో రబాడా బౌలింగ్ లో ఔటయ్యాడు. ప్రస్తుతం క్రీజులో యశస్వి జైస్వాల్ (5), శుభ్ మాన్ గిల్ (4) ఉన్నారు.

# రోహిత్ శర్మ అలా చేయాల్సింది కాదు!



సెంచూరియన్‌లోని సూపర్‌స్పోర్ట్ పార్క్‌లో దక్షిణాఫ్రికాతో జరుగుతున్న తొలి టెస్టులో టీమిండియా వెనుకబడింది. తొలి ఇన్నింగ్స్‌లో 245 పరుగులకు ఆలౌట్ అయిన భారత్.. దక్షిణాఫ్రికాను తక్కువ స్కోరుకే కట్టడి చేయడంలో విఫలమైంది. రెండో రోజు ఆట ముగిసేసరికి దక్షిణాఫ్రికా మొదటి ఇన్నింగ్స్‌లో 256/5 స్కోరు చేసింది. ఓపెనర్ డీన్ ఎల్గర్ (140 నాటౌట్) సెంచరీతో చెలరేగగా, డేవిడ్ బెడింగ్‌హామ్ (56) హాఫ్ సెంచరీ బాదాడు. భారత బౌలర్లు పెద్దగా ప్రభావం చూపలేదు. బౌలర్లను వినియోగించుకోవడంలో కెప్టెన్ రోహిత్ శర్మ వ్యూహం బెడిసి కొట్టిందని టీమిండియా మాజీ క్రికెటర్, కామెంటేటర్ రవిశాస్త్రి అభిప్రాయపడ్డాడు. రవిశాస్త్రి మాట్లాడుతూ%ొ% 'రెండో రోజు లంచ్ బ్రేక్ సమయానికి దక్షిణాఫ్రికా 49/1 స్కోరుతో ఉంది. లంచ్ తర్వాత మ్యాచ్ ప్రారంభమైనప్పుడు ప్రసిధ్ కృష్ణ, శార్దూల్ ఠాకూర్‌తో రోహిత్ శర్మ బౌలింగ్ చేయించాడు. ఓపెనింగ్ స్పెల్ వేసిన జస్ప్రీత్ బుమ్రా, మొహ్మద్ సిరాజ్‌ను పక్కన పెట్టాడు. ఇదే వ్యూహాత్మక తప్పిదం. సెషన్‌ను టాప్ బౌలర్లతో ఆరంభించాలి. నేను కోచ్‌గా ఉన్నప్పుడు ఇదే చేశాం. రెండో సెషన్ ఆరంభంలో భారత్ చేసిన అతిపెద్ద పొరపాటు ఇదే. రోహిత్ అలా చేయాల్సింది కాదు' అని అన్నాడు. సంజయ్ మంజ్రేకర్ కూడా ఇదే అభిప్రాయాన్న వ్యక్తం చేశాడు. భారత జట్టు ఈ విషయంలో పొరపాటు చేసిందని.. కోచ్ రాహుల్ ద్రవిడ్, కెప్టెన్ రోహిత్ శర్మ తప్పకుండా దీనిపై దృష్టిసారించాలన్నాడు. లంచ్ బ్రేక్ సమయంలో ఇద్దరూ మాట్లాడుకునే ప్రసిధ్, శార్దూల్‌తో బౌలింగ్ చేయించి ఉంటారని మంజ్రేకర్ పేర్కొన్నాడు. దీనిపై దక్షిణాఫ్రికా మాజీ పేసర్ వెర్నాన్ ఫిలాండర్ మాత్రం విభిన్నంగా స్పందించాడు. జస్ప్రీత్ బుమ్రాకు కాస్త విశ్రాంతినివ్వాలని రోహిత్, రాహుల్ భావించి ఉంటారన్నాడు.

## ముజీబ్ స్థానంలో కేకేఆర్ మరో ప్లేయర్ కోసం ప్రయత్నాలు



ఐపీఎల్ 2024 వేలంలో ఆఫ్ఘనిస్తాన్ స్పిన్ బౌలర్ ముజీబ్ ఉర్ రెహ్మాన్‌ను కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టు రూ. 2 కోట్ల బేస్ ధరకు కొనుగోలు చేసింది. ముజీబ్ ప్రధాన స్పిన్నర్ పాత్రను పోషించగలడు. కానీ, ఇప్పుడు ఐపీఎల్ 2024లో ముజీబ్ ఆడటం కష్టంగా కనిపిస్తోంది. ఇటువంటి పరిస్థితిలో కోల్‌కతా నైట్ రైడర్స్ టీం ఈ ఆటగాడికి ప్రత్యామ్నాయాన్ని కనుగొనవలసి ఉంటుంది. ముజీబ్‌తో పాటు నవీన్ ఉల్ హక్, ఫజార్హక్ ఫరూఖీలకు ఆఫ్ఘనిస్తాన్ క్రికెట్ బోర్డు నో అబ్జెక్షన్ సర్టిఫికేట్ ఇవ్వడానికి నిరాకరించింది. ఎందుకంటే, ఈ ముగ్గురు ఆటగాళ్లు జనవరి 1 నుంచి సెంట్రల్ కాంట్రాక్ట్ నుంచి వైదొలగాలని అభ్యర్థించారు. అందువల్ల, ముజీబ్ ఉర్ రెహ్మాన్‌తో సహా ఈ ఆఫ్ఘన్ ఆటగాళ్లకు ఆఫ్ఘనిస్తాన్ క్రికెట్ బోర్డు ఇవ్వకపోతే, వారు ఆడలేరు. ఇదే జరిగితే, ముజీబ్ ఉర్ రెహ్మాన్ స్థానంలో మరో స్పిన్ బౌలర్‌ను కేకేఆర్ జట్టు తన జట్టులోకి తీసుకోవలసి ఉంటుంది. జట్టు తన జట్టులో చేర్చుకోగల 3 ప్రధాన స్పిన్ బౌలర్ల గురించి మీకు తెలియజేస్తాం. ఇంగ్లండ్ ఆటగాడు ఆదిల్ రషీద్ కేకేఆర్‌కు మంచి ఎంపిక కాగలడు. ఎందుకంటే అతనికి భారత్‌లో మంచి రికార్డు ఉంది. మూడు ఐపీఎల్ మ్యాచ్‌ల్లో రెండు వికెట్లు తీసిన అతను ఇటీవల టీ20 ఫార్మాట్‌లో నంబర్-1 బౌలర్‌గా కూడా మారాడు. ఆఫ్ఘనిస్తాన్ ఆటగాడు ముజీబ్ ఉర్ రెహమాన్ స్థానంలో దక్షిణాఫ్రికా స్పిన్నర్ తబ్రైజ్ షమ్సీ కూడా కి మరో ఎంపిక కావచ్చు. టీ20 ఫార్మాట్‌లో నిపుణుడిగా తనను తాను మార్చుకున్నాడు. షమ్సీ ఐదు ఐపీఎల్ మ్యాచ్‌లు ఆడి మూడు వికెట్లు పడగొట్టాడు. ఈ జాబితాలో న్యూజిలాండ్‌కు చెందిన ఇష్ సోధి పేరు కూడా ఉంది. అయినప్పటికీ, అతను 2019 నుంచి మ్యాచ్‌లు ఆడలేదు. అయితే, అతన్ని ముజీబ్ స్థానంలో కొనుగోలు చేయవచ్చు. ఎనిమిది ఐపీఎల్ మ్యాచ్‌లు ఆడి తొమ్మిది వికెట్లు పడగొట్టాడు.

## ప్రపంచకప్ ఫైనల్‌లో ఏం పొరపాటు చేశామో ఇప్పటికీ అర్థం కావడం లేదు!



వన్డే ప్రపంచకప్ 2023 ఫైనల్‌లో తాము ఏం పొరపాటు చేశామో ఇప్పటికీ అర్థం కావడం లేదని సీనియర్ పేసర్ మహమ్మద్ షమీ అన్నాడు. ఇప్పటికీ ఫైనల్ షాక్ నుంచి తేరుకోలేదన్నాడు. భారత జట్టు కష్టమంతా బూడిదలో పోసిన పన్నీరైందని షమీ ఆవేదన వ్యక్తం చేశాడు. సొంతగడ్డపై జరిగిన వన్డే ప్రపంచకప్ 2023 ఫైనల్‌లో ఆస్ట్రేలియా చేతిలో భారత్ ఓడిపోయిన విషయం తెలిసిందే. వరుసగా 10 మ్యాచ్‌లు గెలిచి.. తుది మెట్టుపై బోల్తా పడడంతో భారత్ ఫాన్స్ సహా ఆటగాళ్లు ఏడ్చేశారు. తాజాగా మహమ్మద్ షమీ ప్రపంచకప్ 2023 ఫైనల్ ఓటమిపై కీలక వ్యాఖ్యలు చేశాడు. 'భారత దేశమంతా ఓటమితో తీవ్ర నిరుత్సాహానికి గురైంది. అభిమానులు మాపై ఎన్నో అంచనాలు పెంచుకున్నారు. మేం కూడా కప్‌ను సాధించాలనే లక్ష్యంతో బరిలోకి దిగాం. వందశాతం శ్రమించి.. ఫైనల్‌కు చేరాం. విశ్వ విజేతగా నిలవాలని కలలుగన్నాం. కానీ మా అంచనాలు తారుమారయ్యాయి. జట్టు కష్టమంతా బూడిదలో పోసిన పన్నీరైంది. ఫైనల్‌లో ఎక్కడ పొరపాటు జరిగిందో చెప్పలేని పరిస్థితి. ఇప్పటికీ ఫైనల్ షాక్ నుంచి తేరుకోలేదు' అని బుధవారం ఆజ్ తక్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో షమీ చెప్పాడు. చీలమండ గాయం కారణంగా షమీ దక్షిణాఫ్రికా టెస్టు సిరీస్‌కు దూరమయ్యాడు. 'ఫైనల్‌లో ఓటమి తర్వాత అందరూ మైదానం నుంచి నేరుగా డ్రెస్సింగ్ రూమ్‌కు వెళ్లాం. ఎవరం మాట్లాడుకోలేదు. డ్రెస్సింగ్ రూమ్ అంతా నిశ్శబ్దంగా మారిపోయింది. రెండు నెలల పాటు చేసిన శ్రమ వృధా కావడంతో నిరుత్సాహం చెందాం. ఆ సమయంలో ప్రధాని నరేంద్ర మోడీ డ్రెస్సింగ్ రూమ్‌లోకి వచ్చారు. ఎవరా అని అందరం తలెత్తి చూశాం. ప్రధానిని చూసి షాక్ అయ్యాము. ఎందుకంటే.. ప్రధాని వస్తున్నారనే సమాచారం మాకు లేదు. ఆయన ప్రతి ఒక్కరి దగ్గరకూ వచ్చి ధైర్యం చెప్పారు. ఆ తర్వాతనే మేమంతా ఒకరితో మరొకరు మాట్లాడుకున్నాం' అని మహమ్మద్ షమీ తెలిపాడు. ప్రపంచకప్ 2023లో షమీ అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచాడు. కేవలం 7 మ్యాచ్‌ల్లో 24 వికెట్లు పడగొట్టాడు. ఇందులో మూడు సార్లు ఐదు వికెట్ల ఘనత ఉంది.

## ఆఫ్ఘనిస్తాన్‌తో టీ 20 సిరీస్‌కు భారత జట్టు ఎంపికపై కసరత్తు



దక్షిణాఫ్రికాతో రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ తర్వాత, భారత క్రికెట్ జట్టు ఆఫ్ఘనిస్తాన్‌తో తలపడనుంది. ఆ జట్టుతో మొత్తం మూడు టీ20 మ్యాచ్‌లు ఆడనుంది. ప్రతిష్మాత్మక ఐసీసీ టీ20 వరల్డ్ కప్ 2024కు ముందు భారత్‌కు ఇదే చివరి టీ 20 సిరీస్. ఇదిలా ఉంటే భారత టీ20 కెప్టెన్లు హార్దిక్ పాండ్యా, సూర్యకుమార్ యాదవ్, రుతురాజ్ గైక్వాడ్ గాయపడటంతో బీసీసీఐ సెలక్షన్ కమిటీ డైలమాలో పడింది. దీంతో కెప్టెన్‌గా ఎవరిని ఎంపిక చేయాలనే దానిపై బీసీసీఐ సెలక్షన్ కమిటీ మల్లగుల్లాలు పడుతోంది. అయితే ప్రస్తుతమున్న సమచారం ప్రకారం.. ఆఫ్ఘనిస్తాన్ తో టీ20 సిరీస్ కు రోహిత్ శర్మ నే ఎంపిక చేయనున్నారట. 2022 టీ20 ప్రపంచకప్ తర్వాత రోహిత్ శర్మ ఒక్క టీ20 మ్యాచ్ కూడా ఆడలేదు. అయితే 2024 టీ20 ప్రపంచకప్‌లో భారత్‌కు సారథ్యం వహించాల్సిందిగా సెలక్టర్లు అలాగే బీసీసీఐ రోహిత్‌ని కోరుతోంది. కాబట్టి రోహిత్ మళ్లీ టీ20 కెప్టెన్సీ బాధ్యతలు స్వీకరించే అవకాశముంది. "జట్టుకు ఎవరు నాయకత్వం వహించాలో సెలెక్టర్లు నిర్ణయిస్తారు. మేము రోహిత్‌తో సుదీర్ఘంగా చర్చించాము. అతను టీ20 ప్రపంచ కప్‌లో నాయకత్వం వహించడానికి సిద్ధంగా ఉన్నాడు. అయితే దీంతో పాటు ఇంగ్లండ్ టెస్టు సిరీస్‌కు చాలా ప్రాధాన్యత ఉంది. దీని గురించి అజిత్ (అగార్కర్) రోహిత్‌తో మాట్లాడతాడు" అని బీసీసీఐ సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. రోహిత్ శర్మ గైర్హాజరీలో హార్దిక్ పాండ్యా టీ20 జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించాడు. అయితే పాండ్యా చీలమండ గాయం కారణంగా అక్టోబర్‌లో భారత్-బంగ్లాదేశ్ ప్రపంచకప్ మ్యాచ్‌కు దూరమయ్యాడు. అతడి గాయం నుంచి ఇంకా కోలుకోలేదు. 2024 నాటికి తిరిగి వచ్చే అవకాశం ఉంది. ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికాతో జరిగిన టీ20 సిరీస్‌లో భారత్‌కు నాయకత్వం వహించిన సూర్యకుమార్ యాదవ్ కూడా చీలమండ గాయంతో దూరమయ్యాడు. ఆసియా క్రీడల్లో భారత్‌కు నాయకత్వం వహించిన మరో కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ కూడా గాయపడ్డాడు. కాబట్టి, ఇప్పుడు తిరిగి రోహిత్ శర్మకు కెప్టెన్సీ అప్పగించనున్నారు. భారత్-ఆఫ్రికా టెస్ట్ సిరీస్‌కు ముందే రోహిత్ శర్మ టీ20లకు తిరిగి వస్తానని సూచించాడు.

## 2వ ర్యాంక్‌లో ఫిల్ సాల్ట్..



ఐసీసీ కొత్త టీ20 ర్యాంకింగ్ జాబితాను ప్రచురించింది. బ్యాటర్ల జాబితాలో ఈసారి కూడా టీమిండియా స్టార్ బ్యాటర్ సూర్యకుమార్ యాదవ్ అగ్రస్థానంలో నిలిచాడు. అయితే ఇంగ్లండ్ స్టార్ ఫిల్ సాల్ట్ ఏకంగా 88 స్థానాలు ఎగబాకి 2వ స్థానానికి చేరుకున్నాడు. వెస్టిండీస్‌తో జరిగిన 5 మ్యాచ్‌ల సిరీస్‌కు ముందు ఫిల్ సాల్ట్ 90వ ర్యాంక్‌లో ఉన్నాడు. అయితే వెస్టిండీస్‌తో జరిగిన సిరీస్‌లో 2 భారీ సెంచరీలతో మొత్తం 331 పరుగులు చేసిన సాల్ట్.. ఇప్పుడు టీ20 బ్యాటర్ల జాబితాలో 2వ స్థానానికి చేరుకున్నాడు. టీ20 బ్యాటర్ల జాబితాలో రెండో స్థానంలో ఉన్న ఇంగ్లండ్ ఓపెనర్ ఫిల్ సాల్ట్ ఈ ఐపీఎల్ వేలంలో అసలు అమ్ముడుపోలేదు. గత సీజన్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ జట్టులో ఆడిన సాల్ట్ ఈసారి 1.5 కోట్ల తో ఐపీఎల్ పేరు నమోదు చేసుకున్నాడు. అయితే ఈ బేస్ ధరతో సాల్ట్‌ను ఏ ఫ్రాంచైజీ కొనుగోలు చేయలేదు. ఇప్పుడు ఐసీసీ టీ20 బ్యాట్స్‌మెన్ ర్యాంకింగ్స్‌లో ఫిల్ సాల్ట్ రెండో స్థానంలో నిలిచి అందరి దృష్టిని ఆకర్షించాడు. మరి ఇప్పుడైనా ఐపీఎల్ ఫ్రాంచైజీలు ఈ ఇంగ్లండ్ స్టార్ బ్యాటర్‌పై ఆసక్తి చూపిస్తాయో లేదో చూడాలి. కాగా టీ20 బౌలర్ల ర్యాంకింగ్స్‌లో ఇంగ్లండ్ స్పిన్నర్ ఆదిల్ రషీద్ అగ్రస్థానంలో ఉన్నాడు. అలాగే రషీద్ ఖాన్ రెండో స్థానంలో నిలిచాడు. టీమిండియా స్పిన్నర్ రవి బిష్ణోయ్ మూడో స్థానంలో నిలిచాడు. ఇక వన్డే బ్యాటర్ల ర్యాంకింగ్స్ లో పాకిస్తాన్ కెప్టెన్ బాబర్ ఆజాం మొదటి స్థానంలోకొనసాగుతున్నాడు. టీమిండియా ప్రిన్స్ రెండో స్థానంలో ఉన్నాడు. ఆ తర్వాతి స్థానాల్లో విరాట్ కోహ్లీ (3), రోహిత్ శర్మ (4), డేవిడ్ వార్నర్ (5) ఉన్నారు. టెస్ట్ బౌలర్ల ర్యాంకింగ్‌లో రవిచంద్రన్ అశ్విన్ టాప్ ప్లేస్‌లో ఉండగా, ఆల్‌రౌండర్ల జాబితాలో రవీంద్ర జడేజా అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు.



**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066